RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:148 TUESDAY ,NOVEMBER 10 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :149 మంగళవారం, నవంబర్ 10, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్కంఠకు తెర నామినేటెడ్ పదవుల భర్తీపై

నెలాఖరులోగా తుది నిర్ణయం!

పాత, కొత్త నేతల మధ్య సమతుల్యతకు అధిష్టానం కసరత్తు..!

•గాంధీ భవన్ వేదికగా ఉత్కంఠ.. ఆశావాహుల ఎదురుచూపులు •సీనియర్లకు గౌరవం.. కొత్తవారికి ప్రాధాన్యం •గత నియామకాల స్ఫూర్తితో మిగిలిన పదవుల భర్తీ•సమష్టి బాధ్యతతో గెలుపే లక్ష్యం: సమన్వయంలో నేతలు•నెలాఖరు వైపే అందరి చూపు

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులకు ఎట్టకేలకు శుభవార్త అందనుంది. నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియపై వచ్చే నవంబర్ నెలాఖరు నాటికి పూర్తి స్థాయి స్పష్టత రానుందని కాంగ్రెస్ పార్టీ విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. పార్టీ అధికారం చేపట్టిన ప్పటి నుంచి పదవులు ఆశిస్తున్న ఆశావాహుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో, సాధ్యమైనంత ఎక్కువ మంది నేతలకు అవకాశం కల్పించేలా తుది ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. **గాంధీ భవన్ వేదికగా ఉత్కంఠ.. ఆశావాహుల ఎదురుచూపులు** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే వివిధ కార్పొరేషన్లు, ట్రస్టు బోర్డులు, సొసైటీలలో స్థానం సంపాదించేందుకు నేతలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతిరోజూ గాంధీ భవన్‌తో పాటు ముఖ్యమంత్రి, మంత్రుల నివాసాల వద్ద ఈ నామినేటెడ్ పదవుల అంశమే ప్రధాన చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం **మిగతా2లో**



పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారు

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు వెళుతుండగా పరిగి వద్ద అడ్డుకున్న వైనం

రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ముందస్తుగా అరెస్టు చేసినట్లు వెల్లడి

తెలంగాణ పత్రిక :కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టును ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళుతున్న నాయకుడిని పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకోవడం **2లో**

కీసర పోలీస్ స్టేషన్‌లో తగ్గని లంచాల దందా సీఐ వెళ్లినా మారని బుద్ధి...



ఛార్జిషీట్ కోసం రూ.2 లక్షలు నొక్కుతూ ఏసీబీకి చిక్కిన ఎస్ఐ శ్రీనివాస్..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్‌లో ఖాకీల అవినీతి దందా ఆగడం లేదు. ఇటీవల బెయిల్ కోసం రూ. 10 లక్షలు లంచం డిమాండ్ చేసి సీఐ, ఎస్ఐ ఏసీబీకి దొరికిపోయిన సంచలనం మరువకముందే.. తాజాగా అదే స్టేషన్‌లో మరో ఎస్ఐ అవినీతికి పాల్పడుతూ బుక్కయ్యాడు. కేసు ఛార్జిషీట్‌లో ఒక వ్యక్తికి **2లో**

ఉద్యోగాల పేరుతో మహిళలకు ఎర 6 రాష్ట్రాల నుంచి తెచ్చి అక్రమ అండాల సేకరణ..!

సంచలనం రేపుతున్న మహిళా కమిషన్ విచారణ..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న అక్రమ అండాల సేకరణ దందాలో దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నిరుపేద మహిళల నిస్సహాయతను ఆసరాగా చేసుకుని, ఉద్యోగాల పేరుతో మాయమాటలు చెప్పి ఇతర రాష్ట్రాల నుంచి మహిళలను ఇక్కడికి తీసుకువచ్చి అక్రమంగా అండాలు సేకరిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. **మిగతా2లో**



జిల్లాల్లోనే పూర్తి వైద్య సేవలు అందించడమే లక్ష్యం

-తెలంగాణ వైద్య విధాన పరిషత్ పునర్వ్యవస్థీకరణపై మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష
-ప్రతి జిల్లాలో డీసీహెచ్ఎస్ కార్యాలయాల ఏర్పాటుపై విస్తృత కసరత్తు
-కమ్యూనిటీ, ఏరియా, జిల్లా ఆసుపత్రుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



తెలంగాణ పత్రిక :తెలంగాణలో సెకండరీ హెల్త్ కేర్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపట్టింది. ప్రజలు చిన్న సమస్యలకు కూడా రాజధాని హైదరాబాద్‌కు రావాల్సిన అవసరం లేకుండా, జిల్లాల్లోనే కార్పొరేట్ స్థాయి పూర్తి వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన ్య **మిగతా2లో**

క్యాన్సర్ రోగులకు భారీ ఊరట ఔషధాల ధరలు 70 శాతం వరకు తగ్గుదల..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఢిల్లీ :క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. మార్కెట్లో లభించే 137 నాన్ షెడ్యూల్డ్ క్యాన్సర్ ఔషధాల గరిష్ఠ చిల్లర ధరపై ట్రేడ్ మార్జిన్‌ను 30 శాతానికి పరిమితం చేస్తూ జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. దీనివల్ల వివిధ రకాల క్యాన్సర్ మందుల ధరలు ఏకంగా 70 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. ఈ మేరకు అక్టోబర్ **2లో**





నకిలీ మరణ ధ్రువపత్రంతో కారుణ్య నియామకం 14 మంది అరెస్టు...

ఇద్దరి కోసం గాలింపు..! నల్లగొండలో వెలుగుచూసిన ఆరోగ్య శాఖ అక్రమ భాగోతం..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఆరోగ్య శాఖలో నకిలీ మరణ ధ్రువపత్రంతో కారుణ్య నియామకం పొందిన దారుణ ఉదంతం తీవ్ర కలకలం రేపింది. ఈ జలగ ఆటలో ఉద్యోగం పొందిన వ్యక్తితో పాటు అతనికి సహకరించిన బంధువులు, మున్సిపల్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందితో సహా మొత్తం 14 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ వ్యవహారంలో పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం పోలీసులు గాలింపు చర్యలు వేగవంతం చేశారు.అసలేం జరిగింది? శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీహెచ్‌సీ) హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన చామకూరి వెంకటేశ్వర్లు గత ఏడాది మే 31న **మిగతా2లో**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యం



కరీంనగర్‌లో రూ.4 కోట్ల అర్బన్ డెవలప్‌మెంట్ పనులకు శంకుస్థాపన

కేంద్రమంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నం ప్రభాకర్ సంయుక్తంగా ప్రారంభం

కరీంనగర్ డంప్ యార్డు సమస్యను పరిష్కరిస్తామని మంత్రుల హామీ

కరీంనగర్ జిల్లాలో రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పట్టణాభివృద్ధి (అర్బన్ డెవలప్‌మెంట్) పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ **2లో**

తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు.. జిల్లా కలెక్టర్‌కు 6 నెలల జైలు శిక్ష



రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి 6 నెలల జైలు శిక్ష రూ.2 వేల జరిమానా విధించిన హైకోర్టు కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు నిర్ధారణ 60 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని గతంలో ఆదేశం గడువు దాటినా స్పందించకపోవడంతో కలెక్టర్‌పై చర్యలు కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన కేసులో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డికి తెలంగాణ హైకోర్టు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధించింది. రూ.2 వేల జరిమానాని **2లో**

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్కంఠకు తెర నామినేటెడ్ పదవుల భర్తీపై నెలాఖరులోగా తుది నిర్ణయం!

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే వివిధ కార్పొరేషన్లు, ట్రస్టు బోర్డులు, సొసైటీలలో స్థానం సంపాదించేందుకు నేతలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతిరోజూ గాంధీ భవన్‌తో పాటు ముఖ్యమంత్రి, మంత్రుల నివాసాల వద్ద ఈ నామినేటెడ్ పదవుల అంశమే ప్రధాన చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం క్షేత్రస్థాయిలో అహర్నిశలు కష్టపడిన నాయకులు, శ్రేణులు తమ సమర్థతకు తగిన గుర్తింపు దక్కుతుందనే ధీమాతో ఉన్నారు. ప్రతిపాదనల జాబితాలో తమ పేర్లు ఉంటాయో లేదో నని ఆశావాహులలో ఆసక్తికర ఉత్కంఠ నెలకొంది.

సీనియర్లకు గౌరవం.. కొత్తవారికి ప్రాధాన్యం

పదవుల పంపిణీకి సంబంధించి కాంగ్రెస్ అధిష్టానం ఒక స్పష్టమైన నిబంధనావళిని రూపకల్పన చేసినట్లు తెలుస్తోంది. పార్టీ కష్టకాలంలో నిలబడి పోరాడిన సీనియర్ నాయకులతో పాటు, ఇటీవల పార్టీలో చేరి సంస్థాగత బలోపేతానికి కృషి చేసిన నేతల మధ్య సమతుల్యత పాటించాలని నిర్ణయించారు. ఒకవైపు అనుభవజ్ఞులైన సీనియర్లకు సముచిత స్థానం కల్పిస్తూనే, మరోవైపు కొత్తగా వచ్చిన వారికి కూడా తగిన గుర్తింపు ఇచ్చి అందరినీ కలుపుకొనిపోవాలనేది అధిష్టానం ఆలోచనగా ఉంది. ఈ విధానంతో పాత, కొత్త నేతల మధ్య ఎలాంటి అసంతృప్తి రాకుండా చూడాలని భావిస్తున్నారు.

గత నియామకాల స్ఫూర్తితో మిగిలిన పదవుల భర్తీ

గతంలో ప్రభుత్వం ఇప్పటికే పలు విడతల్లో నామినేటెడ్ పదవులను భర్తీ చేసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నాయకత్వంలో 17 కార్పొరేషన్లకు చైర్మన్లు, వైస్ చైర్మన్ల నియామక జాబితాను అధికారికంగా విడుదల చేశారు. ఆ నియామకాల్లో సీనియర్ నేతలకు తగిన ప్రాధాన్యత ఇస్తూనే, యువ నాయకత్వానికి కూడా విస్తృతంగా అవకాశాలు కల్పించారు. అయితే, ఇంకా అనేక సంక్షేమ బోర్డులు, కీలక కార్పొరేషన్లు, జిల్లా స్థాయి పదవులు ఖాళీగా ఉండటంతో, మిగిలిన పోస్టులను కూడా త్వరలోనే నింపాలని నాయకులు అధిష్టానంపై ఒత్తిడి పెంచుతున్నారు.

సమష్టి బాధ్యతతో గెలుపే లక్ష్యం: సమన్వయంలో నేతలు

ఇదిలా ఉండగా, పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమం మరియు రాబోయే ఎన్నికల బాధ్యతలపై అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించింది. సర్వోత్తమ్ రెడ్డి విజయం కోసం ప్రచార బాధ్యతలు మరియు పర్యవేక్షణ వ్యవహారాలను సీనియర్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డికి అప్పగిస్తూ, ఆయన పూర్తి బాధ్యత వహించాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. పార్టీ నేతలంతా ఏకాభిప్రాయంతో, విభేదాలను పక్కనబెట్టి కలిసికట్టుగా పనిచేయాలని, విజయ సాధన బాధ్యతను సమష్టిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

నెలాఖరు వైపే అందరి చూపు

నవంబర్ నెలాఖరు నాటికి అధిష్టానం నుంచి తుది జాబితా విడుదలవుతుందన్న వార్తలతో ఆశావాహులకు పెద్ద ఊరట లభించినట్లయింది. ఈ నెలాఖరులో వచ్చే అధికారిక ప్రకటన ద్వారా ఎవరెవరికి ఏ పదవులు దక్కుతాయో, ఏ నియోజకవర్గానికి ఎంత ప్రాధాన్యం లభిస్తుందో తేలిపోనుంది. అంతవరకు గాంధీ భవన్ వర్గాల్లోనూ, పార్టీ శ్రేణుల్లోనూ ఈ ఉత్కంఠ వాతావరణం కొనసాగనుంది...

కీసర పోలీస్ స్టేషన్‌లో తగ్గని లంచాల దందా సీఐ వెళ్లినా మారని బుద్ధి

మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్‌లో ఖాకీల అవినీతి దందా ఆగడం లేదు. ఇటీవల బెయిల్ కోసం రూ. 10 లక్షలు లంచం డిమాండ్ చేసి సీఐ, ఎస్?ఐ ఏసీబీకి దొరికిపోయిన సంచలనం మరువకముందే.. తాజాగా అదే స్టేషన్‌లో మరో ఎస్?ఐ అవినీతికి పాల్పడుతూ బుక్కయ్యాడు. కేసు ఛార్జిషీట్‌లో ఒక వ్యక్తికి అనుకూలంగా వ్యవహరించడంతో పాటు కోర్టులో త్వరగా దాఖలు చేయడానికి లంచం డిమాండ్ చేసిన ఎస్ఐ కొండారెడ్డి శ్రీనివాస్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాధితుడి నుంచి రూ. 2 లక్షలు తీసుకుంటుండగా నాగారం పరిధిలోని శిల్పానగర్ కాలనీలో ఏసీబీ అధికారులు వలపన్ని అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను హైదరాబాద్ ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ వెల్లడించారు. కీసర పోలీస్‌స్టేషన్ పరిధికి చెందిన ఒక వ్యక్తిపై చీటింగ్, కట్న వేధింపుల నిరోధక చట్టం (డౌరీ ప్రొహిబిషన్ యాక్ట్) కింద కేసులు నమోదయ్యాయి. బెయిల్‌పై ఉన్న ఆ వ్యక్తి కోర్టు ఆదేశాల మేరకు ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌లో హాజరవుతున్నాడు. ఈ క్రమంలో కేసు ఛార్జిషీట్‌లో అతనికి అనుకూలంగా వివరాలు నమోదు చేయడంతో పాటు త్వరగా దాఖలు చేసేందుకు ఎస్?ఐ కొండారెడ్డి శ్రీనివాస్ రూ. 5 లక్షలు డిమాండ్ చేశారు. అంత మొత్తం చెల్లించలేనని బాధితుడు వేడుకోవడంతో చివరకు రూ. 2 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. నగదు ఇవ్వాలంటూ ఎస్?ఐ తరచూ ఫోన్ చేసి తీవ్ర ఒత్తిడి తెచ్చారని ఏసీబీ డీఎస్పీ తెలిపారు. ఎస్?ఐ వేధింపులు తాళలేక బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచనల మేరకు లంచం డబ్బులను ఒక కవర్‌లో పెట్టుకుని నాగారం పరిధిలోని శిల్పానగర్ కాలనీకి వెళ్లారు. అక్కడ ఎస్ఐ రూ. 2 లక్షలు స్వీకరిస్తుండగా ఏసీబీ బృందం దాడి చేసి రంగుచేతులతో పట్టుకుంది. అనంతరం ఎస్?ఐ శ్రీనివాస్‌ను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచేందుకు చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ గంగసాని శ్రీధర్ వెల్లడించారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు భయపడకుండా ఏసీబీ టోల్‌ఫ్రీ నంబరు 1064కు ఫిర్యాదు చేయాలని డీఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. కీసర ప్రాంతంలో వరుస ఏసీబీ కేసుల నమోదు తీవ్ర కలకలం రేపుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో హోంగార్డు నగేశ్ వ్యవహారం, సెప్టెంబరులో స్టేషన్ బెయిల్ కోసం రూ. 10 లక్షలు డిమాండ్ చేసి సీఐ అంజనేయులు, ఎస్?ఐ జ్ఞానేందర్ రెడ్డి అరెస్ట్ అయిన ఉదంతం, అక్టోబరు 15న డిప్యూటీ తహసీల్దార్ వ్యవహారం, తాజాగా ఎస్ఐ కొండారెడ్డి శ్రీనివాస్ అరెస్టుతో కీసర పోలీస్ స్టేషన్ తీరుపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. పోలీసు, రెవెన్యూ శాఖల్లో వరుసగా అవినీతి ఘటనలు బయటపడుతుండటంతో ప్రభుత్వ కార్యాలయాల్లో నిఘా వైఫల్యంపై తీవ్ర చర్చ జరుగుతోంది..

ఉద్యోగాల పేరుతో మహిళలకు ఎర 6 రాష్ట్రాల నుంచి తెచ్చి అక్రమ అండాల సేకరణ..!

ఉద్యోగాల ఆశ చూపి దారుణ మోసం!

ఈ అక్రమ ముఠా కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా ఏకంగా 6 రాష్ట్రాల నుంచి మహిళలను హైదరాబాద్‌కు తీసుకువస్తోందని మహిళా కమిషన్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద వెల్లడించారు. కార్యక్రమాల నిర్వహణ వంటి రంగాలలో మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామని, తక్కువ సమయంలోనే ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని అమాయక పేద మహిళలకు ఆశ చూపుతున్నారు. తీరా ఇక్కడికి తీసుకువచ్చాక వారి పరిస్థితులను అనుకూలంగా మార్చుకుని, అక్రమంగా అండాలు సేకరిస్తున్నారు. బాధితుల్లో దాదాపు 90 శాతం మందికి ఇంకా వివాహం కూడా కాలేదని, వారి భవిష్యత్తుతో ఆసుపత్రులు చెలగాటమాడుతున్నాయని కమిషన్ తీవ్రంగా చలించిపోయింది.

సంతాన సాఫల్య కేంద్రాల నిర్వాహకులపై విక్రమార్కుని సమరం

ఈ దందాలో ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రాలు (ఇందిరా ఐవీఎఫ్, నర్మద ఫెర్టిలిటీ, ఓయాసిస్ ఫెర్టిలిటీ, సద్గురు ఏఆర్‌టీ సెంటర్, పద్మజ ఫెర్టిలిటీ సెంటర్) పాత్రపై కమిషన్ కఠిన వైఖరి అవలంబించింది. విచారణకు హాజరైన ఐదు కేంద్రాల ప్రతినిధులు సమర్పించిన నివేదికల్లో భారీగా అవకతవకలు ఉన్నట్లు కమిషన్ గుర్తించింది. ప్రధాన నిందితుడు హుస్సేన్ వెనుక ఉన్న అసలు సూత్రధారులను తేల్చడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నేరెళ్ల శారద విమర్శించారు. కేవలం ప్రతినిధులపై కేసులు పెట్టి అసలు ఆసుపత్రుల యజమానులను వదిలేస్తే ఒప్పుకునేది లేదని తేల్చిచెప్పారు.

ఈ నెల 13న తదుపరి విచారణ

అక్రమాలకు పాల్పడిన ఆసుపత్రుల యాజమాన్యాలకు మళ్లీ నోటీసులు జారీ చేశామని, అన్ని నివేదికలతో ఈ నెల 13న తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని నేరెళ్ల శారద ఆదేశించారు. ఈ విచారణ అనంతరం ఎంతటివారైనా సరే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

నకిలీ మరణ ధ్రువపత్రంతో కారుణ్య నియామకం 14 మంది అరెస్టు...

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఆరోగ్య శాఖలో నకిలీ మరణ ధ్రువపత్రంతో కారుణ్య నియామకం పొందిన దారుణ ఉదంతం తీవ్ర కలకలం రేపింది. ఈ జలగ ఆటలో ఉద్యోగం పొందిన వ్యక్తితో పాటు అతనికి సహకరించిన బంధువులు, మున్సిపల్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందితో సహా మొత్తం 14 మందిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ వ్యవహారంలో పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం పోలీసులు గాలింపు చర్యలు వేగవంతం చేశారు. అసలేం జరిగింది? శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీహెచ్‌సీ) హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన చామకూరి వెంకటేశ్వర్లు గత ఏడాది మే 31న పదవీ విరమణ పొందారు. ఆ తర్వాత ఆయన కిడ్నీ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ నవంబర్ 17న మరణించారు. అయితే వెంకటేశ్వర్లు ఉద్యోగ సర్వీసులో ఉండగానే మరణించినట్లు కొందరు నకిలీ పత్రాలు సృష్టించారు. సర్వీసులో ఉన్న ఉద్యోగి మరణిస్తే ఆయన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం లభిస్తుందనే నిబంధనను అడ్డం పెట్టుకుని ఈ అక్రమానికి తెరలేపారు. ఈ నకిలీ పత్రాల ఆధారంగా ఆయన కుమారుడు చామకూరి రాజు దామరచర్ల పీహెచ్‌సీలో ఉద్యోగం పొందినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడించారు.

మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదుతో వెలుగులోకి

ఈ నకిలీ డెత్ సర్టిఫికెట్ వ్యవహారంపై అనుమానాలు రావడంతో నల్లగొండ మున్సిపల్ కమిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా రంగంలోకి దిగిన పోలీసులు లోతుగా దర్యాప్తు చేపట్టి ఈ పెద్ద స్కామ్‌ను ఛేదించారు.

విలేకరుల సమావేశంలో నగదు, పరికరాల ప్రదర్శన

విలేకరుల సమావేశంలో మీడియాకు వెల్లడించారు. నకిలీ పత్రాల తయారీకి వినియోగించిన కంప్యూటర్, ప్రింటర్, సెల్‌ఫోన్లతో పాటు లంచం రూపంలో చేతులు మారిన నగదు కట్టలను పోలీసులు ఈ సందర్భంగా ప్రదర్శించా రు.

అధికారులే సూత్రధారులు!

ఈ దందాలో సొంత ప్రభుత్వ శాఖలోని వారే నకిలీ పత్రాల తయారీకి సహకరించడం గమనార్హం. అరెస్టయిన వారిలో మున్సిపల్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది కూడా ఉన్నారు. పరారీలో ఉన్న మిగతా ఇద్దరిని పట్టుకుంటే ఈ అవినీతి నెట్‌వర్క్‌కు సంబంధించిన మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది...

క్యాన్సర్ రోగులకు భారీ ఊరట ఔషధాల ధరలు 70 శాతం వరకు తగ్గుదల..!

క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. మార్కెట్లో లభించే 137 నాన్ షెడ్యూల్డ్ క్యాన్సర్ ఔషధాల గరిష్ఠ చిల్లర ధరపై ట్రేడ్ మార్జిన్‌ను 30 శాతానికి పరిమితం చేస్తూ జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. దీనివల్ల వివిధ రకాల క్యాన్సర్ మందుల ధరలు ఏకంగా 70 శాతం వరకు తగ్గే అవకాశం ఉంది. ఈ మేరకు అక్టోబర్ 17న గెజిట్ నోటిఫికేషన్ జారీ కాగా సవరించిన నూతన ధరలు నవంబర్ 9 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ ప్రాణాంతక వ్యాధి చికిత్సలో ఉపయోగించే అనేక కీలకమైన మందులు ఇకపై తక్కువ ధరలకే అందుబాటులోకి రానున్నాయి. ఈ జాబితాలో 20కి పైగా రకాల క్యాన్సర్లకు ఉపయోగించే ఇమ్యునోథెరపీ మందులు ఉన్నాయి. రొమ్ము, ప్రోస్టేట్ క్యాన్సర్లకు వాడే డెనోసుమాబ్, న్యూట్రోపీనియా నివారణకు వాడే పెగ్‌ఫిల్‌గ్రాస్టిమ్, పెద్దపేగు, అండాశయ, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లకు వాడే బెవాసిజుమాబ్ మందులు ఈ జాబితాలో ఉన్నాయి. వీటికి తోడు అత్యంత విస్తృతంగా వినియోగించే పెంబ్రోలిజుమాబ్, దర్వాలుమాబ్, ఒసిమెర్టినిబ్ వంటి మందులు కూడా రోగులకు తక్కువ ధరకే అందుబాటులోకి రానున్నాయి. మందుల తయారీ కంపెనీలు సవరించిన ఎంఆర్‌పీలను లెక్కించి నోటిఫికేషన్ వచ్చిన ఏడు రోజుల్లోగా ఎన్‌పీపీఏతో పాటు రాష్ట్ర ఔషధ నియంత్రణ అధికారులకు సమర్పించాలని స్పష్టం చేశారు. రిటైలర్లు, ఆసుపత్రులు, డీలర్లు సవరించిన కొత్త ధరల జాబితాలను రోగులకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాల్సి ఉంటుంది. కొత్త నిబంధనలు పాటించకుండా అధిక ధరలు వసూలు చేసే తయారీదారుల నుంచి అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని వడ్డీతో సహా జమ చేసుకుంటామని ఎన్‌పీపీఏ హెచ్చరించింది. వినియోగదారులు సవరించిన మందుల ధరలను ఫార్మా సహీ దామ్ యాప్ లేదా ఎన్‌పీపీఏ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపింది. 2019లో 42 క్యాన్సర్ ఔషధాలపై అమలు చేసిన ప్రయోగాత్మక పథకం ద్వారా 526 బ్రాండ్ల ధరలు 90 శాతం వరకు తగ్గి రోగులకు ఏటా రూ. 984 కోట్లు ఆదా అయ్యాయి.

పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారు:

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టును ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళుతున్న నాయకుడిని పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. వికారాబాద్ జిల్లా పరిగి సమీపంలోని బహార్‌పేట్ చౌరస్తా వద్ద పోలీసులు పట్నం నరేందర్‌రెడ్డి వాహనాన్ని అడ్డుకుని ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఆయన కోస్గిలో మరణించిన ఓ బీఆర్ఎస్ కార్యకర్త అంత్యక్రియలకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నందున, ముందస్తు జాగ్రత్త చర్యగానే నరేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. ఈ అరెస్టుతో ఆగ్రహించిన బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసు వాహనాన్ని చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కేటీఆర్ స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "పరామర్శించేందుకు వెళుతున్న నాయకుడిని అరెస్టు చేయాల్సిన అవసరం ఏముంది? బాధిత కుటుంబానికి అండగా నిలవడం కూడా ఇందిరమ్మ రాజ్యంలో నేరమైందా? నిర్బంధాలతో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయడమే కాంగ్రెస్ పార్టీ పాలనగా మార్చుకుంది.

జిల్లాల్లోనే పూర్తి వైద్య సేవలు అందించడమే లక్ష్యం

తెలంగాణలో సెకండరీ హెల్త్ కేర్ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపట్టింది. ప్రజలు చిన్న సమస్యలకు కూడా రాజధాని హైదరాబాద్‌కు రావాల్సిన అవసరం లేకుండా, జిల్లాల్లోనే కార్పొరేట్ స్థాయి పూర్తి వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ పునర్వ్యవస్థీకరణపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆసుపత్రుల్లో సేవల నాణ్యత, పనితీరును సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) కార్యాలయాలను ఏర్పాటు చేసే ప్రతిపాదనపై అధికారులతో చర్చించారు. రాష్ట్ర స్థాయి డైరెక్టరేట్ నుంచి జిల్లా స్థాయి వరకు స్పష్టమైన పాలనా బాధ్యతలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సీహెచ్‌సీ), ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రుల అభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని దామోదర రాజనర్సింహ ఆదేశించారు. రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మౌలిక వసతుల లోపాలు, సిబ్బంది కొరత వంటి సమస్యలను జిల్లా స్థాయిలోనే ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని సూచించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యం

కరీంనగర్ జిల్లాలో రూ.4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పట్టణాభివృద్ధి (అర్బన్ డెవలప్‌మెంట్) పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కలిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. నగరంలో ప్రధాన సమస్యగా మారిన డంప్ యార్డ్ అంశాన్ని త్వరలోనే పరిష్కరిస్తామని, దీనిపై ఎవరూ అనవసర వివాదాలు చేయవద్దని సూచించారు. అభివృద్ధి పనులకు కొందరు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్లను భయపెడితే పనులు కావని, కరీంనగర్ పేరును సర్వనాశనం చేయాలని చూసే నీచ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. చిల్లర వేషాలు వేస్తే ప్రజలు ఊరుకోరని, పనులను అడ్డుకుంటే తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కరీంనగర్ డంప్ యార్డ్ సమస్య ఇప్పటిది కాదని, దీని పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం సైతం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. తమకు ఎన్నికల వరకే రాజకీయాలని, ఆ తర్వాత ప్రజా సంక్షేమమే ముఖ్యమని పేర్కొన్నారు. దీంతో పాటు సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు..

కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన కేసులో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డికి తెలంగాణ హైకోర్టు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధించింది. రూ.2 వేల జరిమానా కూడా చెల్లించాలని ఆదేశించింది. జస్టిస్ కె.లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. అయితే అప్పీలు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ శిక్ష అమలును నాలుగు వారాల పాటు నిలిపివేసింది. రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22-ఏ ప్రకారం నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న కొన్ని ప్లాట్లను తొలగించాలంటూ బాధితులు గతంలో హైకోర్టును ఆశ్రయించారు. వారి వినతిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని 2025 ఆగస్టులో కలెక్టర్‌ను కోరు ఆదేశించింది. 60 రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. అయితే గడువు ముగిసినా కలెక్టర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో బాధితులు 2025 అక్టోబరు 15న కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఆ తర్వాతే అధికారులు స్పందించారు. బాధితులకు నోటీసులు జారీ చేసి, 2026 ఫిబ్రవరి 26న వారి వినతిని తిరస్కరించారు. అనంతరం జులై 8న మరోసారి తిరస్కరణ ఉత్తర్వులు ఇచ్చారు. కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైన తర్వాతే అధికారులు స్పందించడం, కోర్టు ఆదేశించిన గడువులోగా నిర్ణయం తీసుకోకపోవడంపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఉద్దేశపూర్వకంగానే కలెక్టర్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని నిర్ధారించింది. ఐఏఎస్ స్థాయి అధికారి న్యాయస్థానం ఆదేశాలను నిర్లక్ష్యం చేయడం సమర్థనీయం కాదని స్పష్టం చేస్తూ ఆరు నెలల జైలు శిక్ష విధించింది.

తుఫాను నష్టాలను పరిశీలించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ







-దెబ్బతిన్న రహదారులు, చెరువులు, కాలువలకు తక్షణ మరమ్మతులు చేపట్టాలి

-పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి

తెలంగాణ పత్రిక -- దమ్మపేట, నవంబర్ 9

దమ్మపేట మండలం లింగాలపల్లి గ్రామంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించి ఇటీవల మురసు తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా కోతకు గురైన రహదారులు, దెబ్బతిన్న చెరువులు, సాగునీటి కాలువలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలు, రైతులు ఇబ్బందులు పడకుండా దెబ్బతిన్న రహదారులు, చెరువులు, కాలువలకు తక్షణమే మరమ్మతులు చేపట్టి పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. పంట నష్ట వివరాలను సమగ్రంగా సేకరించి ప్రభుత్వానికి నివేదించాలని అధికారులకు సూచించారు. అర్హులైన రైతులకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో పంట నష్టాన్ని త్వరితగతిన అంచనా వేసి నివేదికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా నిర్వహించిన 'మన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మడకం లక్ష్మి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ నాయకులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రహదారంతా గుంతలు.. పక్కన ముళ్లపొదలు.. మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు కరువు!

-అనంతోగు--కచనపల్లి మార్గంలో ప్రయాణికులకు ఇబ్బందులు.. పట్టించుకోని అధికారులు

ఆళ్లపల్లి, నవంబర్ 08 (తెలంగాణ పత్రిక):

మండల పరిధిలోని అనంతోగు నుంచి కచనపల్లి ఎస్‌బీఐ బ్యాంకుకు వెళ్లే ప్రజలు, గుండాల నుంచి కొత్తగూడెం వెళ్లే ప్రయాణికులకు రహదారి దుస్థితి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. రహదారిపై గుంతలు ఏర్పడటంతో పాటు ఇరువైపులా ముళ్లపొదలు ఏపుగా పెరిగి ప్రయాణానికి ఆటంకంగా మారాయి. ఈ మార్గంలో నిత్యం విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు, బ్యాంకు పనుల నిమిత్తం వెళ్లే ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రహదారిపై గుంతల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతలను తప్పించుకుంటూ ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్లు, ముళ్లపొదల కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మరోవైపు ఈ మార్గంలోని మూలమలుపుల వద్ద హెచ్చరిక సూచిక బోర్డులు లేకపోవడం ప్రయాణికులకు మరింత ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా కొత్తగా ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు ముందున్న మలుపుల గురించి తెలియక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాత్రి





వేళల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుండాల నుంచి కొత్తగూడెం వరకు రాకపోకలు సాగించే ప్రజలకు ఈ రహదారి ఎంతో కీలకమైనది. అలాగే అనంతోగు నుంచి కచనపల్లి ఎస్‌బీఐ బ్యాంకుకు వెళ్లే ఖాతాదారులు సైతం నిత్యం ఈ సమస్యలను ఎదుర్కొంటున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు రహదారి నిర్వహణపై దృష్టి సారించడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారిన రహదారిపై గుంతలను వెంటనే పూడ్చాలని, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలను తొలగించాలని, ప్రమాదకరమైన మూలమలుపుల వద్ద హెచ్చరిక సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ప్రమాదాలు జరగకముందే సంబంధిత శాఖ అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

రైతు బీమా రెన్యూవల్ చేయకుండా రైతు కుటుంబాలను గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-దేశానికి అన్నం పెట్టే రైతుల ఉసురు కాంగ్రెస్ పార్టీకి తగులుతుంది..

-బీఆర్ఎస్ పార్టీ పిడిసిల్ల గ్రామ మాజీ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :(తెలంగాణ పత్రిక) నవంబర్ 9

రైతు బీమా అమలుపై అనేక అనుమానాలున్నాయని, మరణించిన రైతు కుటుంబాల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పకుండా తగులుతుందని, దేశానికి అన్నం పెట్టే రైతుల ఉసురు పోసుకుంటున్న ఈ ప్రభుత్వం తీరు సిగ్గుచేటని బీఆర్ఎస్ పార్టీ పిడిసిల్ల గ్రామ మాజీ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సోమవారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడిన ఆయన..కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై నిప్పులు చెరిగారు. సరిగా పంటలు పండక, చేసిన అప్పులు ఎక్కువై, ఆర్థిక పరిస్థితి బాగాలేక, ఆత్మహత్య లేక అనారోగ్యంతో మరణించిన రైతు కుటుంబంలో కుటుంబ పెద్ద మరణించడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకుంటాయి. పిల్లల చదువులు ఆగిపోతాయి, అప్పుల వాళ్ళు ఇంటి ముందు నిలబడతారు. అలాంటి కుటుంబాన్ని ఆదుకోవడం కోసం తీసుకువచ్చిన 5 లక్షల పథకమే రైతు బీమా..ఇది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూపకల్పన చేయడం మాత్రమే కాదు, కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ అయినా సరే, రైతు బీమాను కొనసాగించారు. ఎందుకంటే ఇలాంటి సమయంలోనే దీని అవసరం ఎక్కువని ఆయన నమ్మారు. ఎక్కడా ఆపకుండా రైతు బీమా మరియు రైతు బంధును కొనసాగించడం జరిగింది. ఇది రైతుల పట్ల ముఖ్యమంత్రికి ఉండవలసిన చిత్తశుద్ధి. మాటలు చెప్పడం కాదు, కష్టకాలంలో రైతులను ఆదుకోవాలి. ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదనేది బీమా రెన్యూవల్ చేయకపోవడంతో స్పష్టంగా తెలంగాణ ప్రజలకు అర్థమవుతోంది.

పేర్లు మార్చే మోజులో రైతుల ప్రాణాలతో చెలగాటమా?

నీకు ఇష్టం ఉన్న వారి మీద పథకాల పేర్లు పెట్టుకోండి, కానీ బీమా రెన్యూవల్ చేయకుండా ప్రభుత్వం కావాలని రైతుల పట్ల అనాలోచితంగా, నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా దుర్మార్గం. ఆగస్టు 14 తర్వాత ఇప్పటివరకు చనిపోయిన బీద రైతు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి, మీ తప్పిదం వల్ల, బీమా రెన్యూవల్ చేయకపోవడం వల్ల ఈ మధ్య కాలంలో చనిపోయిన రైతు కుటుంబాలు రోడ్డున పడవలసి వచ్చింది. కేవలం ఇందిరమ్మ పేరు మార్చడం కోసం తెలంగాణ రాష్ట్రంలో అమాయకపు రైతులను గోస పెట్టడం సరికాదు. మళ్ళీ బీమా అప్లికేషన్లు తీసుకుంటామని ప్రభుత్వం కాలయాపన చేయడం తప్ప దాని వల్ల ఎలాంటి ఉపయోగం లేదు. చనిపోయిన రైతు తిరిగి వచ్చి మళ్ళీ అప్లికేషన్ పెట్టుకుంటాడా? ఇది మోసం కాక మరేంటి?"

రైతు ప్రభుత్వమని చెప్పుకోవడం సిగ్గుచేటు:

ఒక పక్క యాసంగి పంటలు వేయద్దు, కరెంట్ ఇవ్వలేము అని ప్రభుత్వమే చెప్తూ, మరి రోజు రోజుకు పెరుగుతున్న రైతుల ఖర్చులు ఏ విధంగా భరించాలో తెలియజేయడం లేదు. రైతు బంధు ఇవ్వడం మాని, రైతు బీమా కనీసం రెన్యూవల్ చేయక, ఎలనీనో విపత్కర పరిస్థితులలో పంటలు వేయద్దు అని, బోనస్ ఇవ్వమని, కరెంట్ ఇవ్వమని చెప్తూ పథకాలకు పేర్లు మారుస్తూ..కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంది. రైతులను ఆదుకోలేని ప్రభుత్వం తాము రైతు ప్రభుత్వం అని



చెప్పుకోవడం సిగ్గుచేటు. ప్రస్తుత సమస్యలు, వాటి పరిష్కారం గురించి ఆలోచించకుండా ఎప్పుడూ కేసీఆర్ ను తిట్టడం ఈ ప్రభుత్వానికి పెద్ద అలవాటుగా మారిపోయింది. ఇది పాలన కాదు. రైతు బీమా అమలుపై అనుమానాలు, మరణించిన రైతు కుటుంబాల గోస, దేశానికి అన్నం పెట్టే రైతుల ఊసురు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పకుండా తగులుతుంది. వెంటనే ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి ఆగస్టు 14 తర్వాత చనిపోయిన ప్రతి రైతు కుటుంబానికి రూ. 5 లక్షలు ప్రభుత్వ ఖజానా నుంచే చెల్లించాలి. రైతు బీమాను వెంటనే రెన్యూవల్ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి. లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి నేతృత్వంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, రాస్తారోకోలు చేస్తామని నైనకంటి ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

యువ పార్లమెంట్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

-కేంద్ర మంత్రి



కరీంనగర్ జిల్లా నవంబర్ 9 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నవంబర్ 10వ తేదీన నిర్వహించే వికసిత్ భారత్ యువ పార్లమెంటు 2027 జిల్లా స్థాయి పోటీల పోస్టర్ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించారు నషాముక్తు యువ వికసిత్ భారత్ అంశంపై జిల్లాలోని 18 సంవత్సరముల నుండి 25 సంవత్సరాల లోపు బాల బాలికలకు వకృత్వ పోటీలు జరగనున్నాయి ఈ పోటీలో పాల్గొనే ఆసక్తి కలవారు మై భారత్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని స్థానిక కాలేజీ ప్రిన్సిపల్ రామకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, నగర డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ మరియు లెక్చరర్స పాల్గొన్నారు.

ఉమ్రా యాత్ర కు బయలుదేరుతున్న ఆమేర్ సన్మానించిన వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీజ్



కల్వకుర్తి నవంబర్ 9 తెలంగాణ పత్రిక

ఊరుకొండ మండలం జగబోయినపల్లి గ్రామ వాస్తవ్యులు ఎండి అమేర్ సౌదీ అరేబియాలోని మక్కా నగరంలో నిర్వహించే పవిత్రమైన ఉమ్రా యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా వారిని కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన వెల్జాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీజ్, ఈ సందర్భంగా వారిని రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎండి వహీద్,ఎం.డి.సత్తార్,అజహర్, ఆఫ్తాబ్, నవాజ్, తదితరులు పాల్గొన్నారు...

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇంటి నిర్మాణానికి సిమెంటు అందజేత



కల్వకుర్తి నవంబర్. 9 తెలంగాణ పత్రిక

మాడుగుల మండలం నల్ల చెరువు గ్రామానికి చెందిన రాసిక మల్లయ్య ముదిరాజ్ ఇల్లు అసంపూర్తిగా ఉండడంతో నల్ల చెరువు గ్రామ సర్పంచ్ కట్ట జయమ్మ యాదయ్య కోరిక మేరకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వెంటనే స్పందించి మల్లయ్య ఇంటి నిర్మాణానికి 50 బస్తాల సిమెంటు ఇవ్వడం జరిగింది గ్రామం తరపున గ్రామ సర్పంచ్ బాధితులు ఉప్పల వెంకటేష్ కు ధన్యవాదాలు తెలిపారు.

వైభవంగా దీపావళి పండుగ

-లక్ష్మీపూజలతో ఆధ్యాత్మిక శోభ.. బాణసంచాతో పండుగ సందడి



తానూర్:09 నవంబర్(తెలంగాణ పత్రిక)

మండల వ్యాప్తంగా ఆదివారం దీపావళి పండుగను వైభవంగా జరుపుకున్నారు చిన్నారులు పెద్దలు పటాకులు కాలుస్తూ ఆనందోత్సవాల మధ్య పండుగను నిర్వహించుకున్నారు. వాణిజ్య, వ్యాపార సముదాయాలు, ఇండ్లలో వేద పండితులతో ధనలక్ష్మి పూజలు నిర్వహించుకున్నారు. దుకాణాలను రంగురంగుల విద్యుత్ దీపాలు పువ్వులతో అందంగా అలంకరించారు. దీపావళి లక్ష్మీ పూజలు సందర్భంగా మండలంలోని గ్రామాలు పటాకుల మోతతో దద్దరిల్లిపోయాయి. పిల్లలు పెద్దలు పటాకులు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

కోటగిరిలో ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

-కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 9.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం కోటగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ మాట్లాడుతూ.... కోటగిరి మండలం నాయకుల తరఫున మండలంలోని వివిధ గ్రామాలకు తరపున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఆయన నిండు నూరేళ్లతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి వేడుకలను మరెన్నో జరుపుకోవాలని దేవుని వేడుకుంటున్నామన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షాహిద్ హుసేన్, కోటగిరి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, పీఏసీఎస్ తాజా మాజీ అధ్యక్షుడు కూచి సిద్దు, వార్డ్ మెంబర్ కన్నం శ్రీనివాస్ ఏఎంసీ సభ్యుడు శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అష్టల్ సీనియర్ నాయకులు రాజయ్య, అబ్బయ్య, సాయిలు, కొత్తపల్లి గ్రామ అధ్యక్షుడు దత్తు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి నవంబర్ 9 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఆమనగల్ మండలం: పోలేపల్లి గ్రామ పరిధిలోని మంగల్ కుంట తండాకు చెందిన కేతావత్ లఖ్య నాయక్ కుమారుడు అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స పొందిన అనంతరం, సీఎంఆర్ఎఫ్ ముఖ్యమంత్రి సహాయ నిధికోసం దరఖాస్తు చేసుకున్నారు.ఈ క్రమంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 20,000 ఆర్థిక సాయం మంజూరైంది గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ. 20,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం హైదరాబాద్లోని తన నివాసంలో బాలుడి తండ్రి లఖ్య నాయక్కు అందజేశారు కార్యక్రమంలో కల్వకుర్తి మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, నల్లచెరువు మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

ప్రజావాణికి 92 దరఖాస్తులు వచ్చాయి : కలెక్టర్



కరీంనగర్ జిల్లా నవంబర్ 9 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఐ డి ఓ సి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 92 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు ఈరోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అత్యధికంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన 19 దరఖాస్తులు, గృహ నిర్మాణ సంస్థకు సంబంధించిన 16 దరఖాస్తులు, కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి సంబంధించిన 12 దరఖాస్తులు, వచ్చాయని కలెక్టర్ వెల్లడించారు ఈ శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించి వేగంగా పరిష్కరించాలని ఆమె ఆదేశించారు

మొగుళ్ళపల్లి భవిష్యత్ కు భరోసా మీరే

-ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన నాయకుడు గంద్ర సత్యనారాయణ రావు
-ఆయన జన్మదినం మాకు పండుగ..
-మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో జరిగిన ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో స్వయంగా పాల్గొన్న గంద్ర సత్యనారాయణ రావు..
-కేక్ తినిపించి, శాలువాతో ఘనంగా సన్మానించిన సర్పంచ్ దంపతులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) నవంబర్ 9

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో భూపాలపల్లి శాసనసభ్యులు గంద్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు స్వయంగా ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావు హాజరై సందడి చేశారు. మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తాలో ఈ వేడుకలను అంగరంగ వైభవంగా



నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి, కేక్ కట్ చేయించారు. అనంతరం సర్పంచ్ దంపతులు స్వయంగా ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావుకు కేక్ తినిపించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు మాట్లాడారు. మొగుళ్ళపల్లి భవిష్యత్తుకు భరోసా మీరే అన్నా! ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన నాయకుడు మా గంద్ర సత్యనారాయణ రావు అని, ఆయన జన్మదినం అంటే మా మొగుళ్ళపల్లి గ్రామానికి ఒక పండుగ లాంటిదన్నారు. పదవి కోసం కాకుండా ప్రజా సేవ కోసం పనిచేసే గొప్ప నాయకుడు, సింగరేణి కార్మికుల కష్టం తెలిసిన నాయకుడు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పాటుపడుతున్న నాయకుడు, ఇలాంటి నాయకుడు మాకు ఎమ్మెల్యేగా ఉండటం మా అదృష్టమని, ఆయన ఆయురారోగ్యాలతో, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మండ రవీందర్ గౌడ్, మొగుళ్ళపల్లి గ్రామ ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు-కోటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ రఫీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మేరుగు సురేష్ గౌడ్, మొగుళ్ళపల్లి గ్రామ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాత్రికి రాత్రే చిన్నగూడెం చెరువులో 25 తుమ్మ చెట్ల నరికివేత



-చిన్న గూడెం చెరువుపై కట్టెకోత మిషన్ వ్యాపారుల కన్ను
-చెట్లను నరికి తలుపు చెక్కలు గా మార్చి సొమ్ము చేసుకుంటున్న వైనం
-25 చెట్లను నరికి పది రోజులు అవుతున్న పట్టించుకోని గ్రామ పంచాయతీ అధికారి నరికిన వారిపై ఇంతవరకు ఎలాంటి చర్యలు లేవు
-గ్రామపంచాయతీ ఫారెస్ట్ రెవిన్యూ అధికారులు స్పందించాలంటన్న గ్రామస్తులు

మాడుగులపల్లి//నల్గొండ//నవంబర్ 9:(తెలంగాణ పత్రిక):-

మాడ్గులపల్లి మండలంలోని ఆగామోత్కూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఆమ్లెట్ గ్రామమైన చిన్న గూడెం చెరువులోని తుమ్మ చెట్ల నరికివేత కలకలం రేపుతుంది కొందరు కట్టె కోత మిషన్ వ్యాపారులు రాత్రికి రాత్రే చెరువులోని తుమ్మ చెట్లను నరికి వేస్తూ



వాటిని తలుపు చెక్కలు ఇతర వస్తువులు గా మార్చి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి చెందిన చెరువులలో ఉన్న చెట్లను నరికివేసి వ్యాపారం చేసుకోవడానికి వీరికి ఎవరు అనుమతులు ఇచ్చారని ప్రశ్నలు స్థానికులలో వ్యక్తమవుతున్నాయి. రాత్రి వేళల్లో చెట్లను నరికివేత జరుగుతున్నట్లు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్కడ సుమారు 25 నుండి 30 వరకు చెట్లను నరికి పది రోజులు అవుతున్న గ్రామ పంచాయతీ సెక్రటరీ కానీ గ్రామ సర్పంచ్ కానీ పట్టించుకోకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ చెట్లను నరికిన వారు ఇంత వరకు తెలియక పోవడం వారిపై ఎలాంటి ఫిర్యాది కూడా చేయకపోవడం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువులను వాటి పరిసరాలలోని పచ్చద నా న్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ ఈ



నరికివేత పై స్పందించని అధికారులు ఎందుకు స్పందించడం లేదు అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

గ్రామాలలో పంచాయతీ, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారుల పర్యవేక్షణ ఏది

చిన్నగూడెం చెరువులో జరుగుతున్న తుమ్మ చెట్ల నరికివేతపై ఇరిగేషన్ రెవిన్యూ అటవీశాఖ అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు చెట్లు నరికివేత అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై విచారణ జరిపి అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రాత్రికి రాత్రే చెట్లు మాయమవుతున్న అధికారులు నిద్రపోతున్నారా చెరువుల పరిరక్షణ బాధ్యత ఎవరిది? కట్టెకోత మిషన్ వ్యాపారుల పై అధికారులు ఎప్పుడు స్పందిస్తారు అన్న ప్రశ్నలకు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి.

వరి ధాన్యానికి ధర తగ్గించి రైతులకు అన్యాయం చేస్తున్న రైసుమిల్లర్లు

-రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 9:(తెలంగాణ పత్రిక):-

రైతులు వానాకాలం పంటను అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ సేద్యం చేయగా వరి కి సరైన ధర రాకపోవడం బాధాకరమని రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక డిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యంగా ఎల్ నీనో ప్రభావం, కరెంటు సమస్య, ఎరువులు ధరలు పెరగడం, పురుగుమందు ధరలు పెరగడం, వీటన్నిటి అధిగమించి పంట చేతికి వస్తుందనుకున్న సందర్భంలో తెగులు సోకడం గతంలో ఎన్నడూ లేనటువంటి విధంగా పిండి నల్లి, దోమ లాంటి తెగుళ్లు సోకి 40 బస్తాలు పండుతుందనుకున్నటువంటి వడ్లు 20 నుండి 25 బస్తాల వరకే



చేతికొచ్చే పరిస్థితి లలో రైతులకు పెద్ద ఎత్తున నష్టం చేకూరుస్తున్న సందర్భంలో వచ్చిన అకాల వర్షం వలన పంట మొత్తం నేలమట్టమై రైతులను తీవ్రమైన టువంటి నష్టాలకు, కష్టాలకు దారి తి సిందని వారు అన్నారు. పంటలు పండిస్తే తీరా రైస్ మిల్ రైస్ మిల్లర్ల కాడికి వచ్చేసరికి ప్రారంభంలో 4500 పలికిన ధర ఈరోజు 3200 పడిపోవడం చాలా దారుణమైన విషయమన్నారు. రైతులను అన్యాయానికి గురి చేయడం తప్ప ఇంకోటి కాదని విషయం ఇది రైతులకు తీవ్రమైన అన్యాయాన్ని గురిచేసిందని, దీనికి తోడు ప్రభుత్వాలు మిల్లుల దగ్గర బియ్యం ధరలు తగ్గించాలని బోర్డులు పెట్టడం దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తుందని విమర్శించారు. తర్వాత మిల్లర్ల మీద ధాన్యం నిలువలు మీద రైతులు పంట అమ్మకానికి వచ్చే ఈ సమయంలో విజిలెన్స్ దాడులు జరగడమే దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తుందని వివరించారు.ఇది ప్రభుత్వం రైతులకు చేసే తీరని అన్యాయం అని వారు పేర్కొన్నారు. తక్షణమే రైతులకు ప్రారంభంలో ఇచ్చినటువంటి ధరను ఇవ్వాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. సమావేశంలో ఆయనతోపాటు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్ పట్టణ నాయకులు రామారావు తదితరులున్నారు.

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు హాజరైన డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య

జగిత్యాల, నవంబర్ 9 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండలం టీ.పీసీసీ పిలువు పొలాస గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూర్ చేసిన ఇందిరమ్మ ఇంట్లో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు స్వంత ఇంటి కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా పేదలకు గూడు నీడ కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జగిత్యాల జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందజేయడంలో ఎంతో కృషి చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి కి ప్రజలు అండగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిల్కూరి శంకరయ్య మహమ్మద్ షాహిద్ సురేష్ జయరాం వెంకన్న మెల్ల శంకరయ్య అనపురపు సత్తన్న ఫజల్ తదితరులు పాల్గొన్నారు.



తుపాన్ బాధిత రైతులను తక్షణమే ఆదుకోవాలి!

-పంట నష్టాలకు పరిహారం చెల్లించాలి..
వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించాలి
-దమ్మపేటలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్, ఏఐయూకేఎస్ ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ..
-తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా
-అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము





తెలంగాణ పత్రిక । దమ్మపేట । నవంబర్ 9

మురసు తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించడంతో పాటు వ్యవసాయ పనులు కోల్పోయిన కూలీలకు తక్షణమే ఉపాధి కల్పించాలని కోరారు. మురసు తుపాన్ బాధిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్, అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం దమ్మపేట పట్టణంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఏఐయూకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ.. మురసు తుపాన్ కారణంగా దమ్మపేట మండలంలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి, ఇతర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఆశలతో పెట్టుబడులు పెట్టి, అప్పులు చేసి సాగు చేసిన పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాల బారిన పడటంతో రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారని పేర్కొన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీ ఖర్చుల కోసం అప్పులు చేసి వ్యవసాయం చేసిన రైతులకు పంట నష్టాలు కోలుకోలేని దెబ్బగా మారాయని అన్నారు. మరోవైపు వ్యవసాయ పనులు నిలిచిపోవడంతో వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోయి కుటుంబాలను పోషించుకోలేని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రభుత్వం ముందున్న డిమాండ్లు ఇవే..

మురసు తుపాన్ వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు తక్షణమే పరిహారం ప్రకటించాలి. మండలంలోని ప్రతి గ్రామంలో సమగ్ర పంట నష్టం సర్వే నిర్వహించి, నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలి. దెబ్బతిన్న వరి పంటకు ఎకరాకు రూ.50 వేల చొప్పున, ఇతర పంటలకు ఎకరాకు రూ.లక్ష చొప్పున నష్టపరిహారం చెల్లించాలి. ఉపాధి కోల్పోయిన వ్యవసాయ కార్మికులకు వెంటనే ఉపాధి పనులు కల్పించి, రోజు వారీ కూలీ రూ.800 చెల్లించాలి. రైతులు తీసుకున్న పంట రుణాలను మాఫీ చేసి, కొత్తగా వడ్డీలేని పంట రుణాలు అందించాలి. రాబోయే పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ పెట్టుబడు లను సబ్సిడీపై అందించాలి. రైతాంగం దేశానికి వెన్నెముక అని, వ్యవసాయ కార్మికులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలని పాలకులు చెబుతు న్నప్పటికీ, విపత్తులు సంభవించినప్పుడు వారిని ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదని నాయకులు విమర్శించారు. హామీలు, ప్రకటనలతో కాలయాపన చేయకుండా క్షేత్రస్థాయిలో పంట నష్టాలను గుర్తించి తక్షణమే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కార్మికుల కష్టాలను ప్రభుత్వం ఇప్పటికైనా గుర్తించి ఆదుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్, ఏఐయూకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి కిషోర్, జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ, ఏఐయూకేఎస్ పాల్వంచ డివిజన్ అధ్యక్షుడు పండూరి వీరబాబు, తామా రాముడు, కుంజా కాంతారావు, తెల్లం నగేష్, బొగ్గం మల్లికార్జున్, వాగ్గేల ప్రసాద్, సున్నం జగన్, ఊకే మహేష్, సోయం లక్ష్మయ్య, పూజల సంజీవరావు, కిసరి వెంకటేష్, వాడే జోగా రావు, సోయం సీతారాములు, కిసరి వెంకటేశ్వ రరావు, కుంజా పాపారావు, జంగా లక్ష్మీనారాయణ, తగరం భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరిలో యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకే వాలీబాల్ టోర్నమెంట్

-విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ బర్ల మధుకర్

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 9.

కోటగిరి మండల కేంద్రంలోని దీపావళి పండగను పురస్కరించుకొని కోటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కోటగిరి పోతంగల్ రుద్రూర్ వర్ని మండలాలకు చెందిన వివిధ గ్రామాల యువకులు 15 జట్లుగా ఏర్పడి వాలీబాల్ టోర్నమెంట్ పాల్గొన్నారనీ నిర్వాహకులు పత్తి సాయికుమార్ ఫణీంద్ర దినేష్ రెహాన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోటగిరి సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బర్ల మధుకర్ తో పాటు ఏఎంసి వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి విశ్రాంతి ఉపాధ్యాయుడు కొలంబస్ పాల్గొని క్రీడల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన పోతంగల్ క్రీడాకారులకు ప్రథమ బహుమతిని,, హంగర్గ క్రీడాకారులకు రెండవ బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విజేతలకు ట్రోఫీని అందజేస్తూ వారి ప్రతిభాను ప్రశంసించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ..... గ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు అలవాట్లకు మద్యపానానికి మొబైల్ ఫోన్ లకు బానిస కాకుండా





క్రీడల వైపు దృష్టి సారించాలని ఉద్దేశంతో వాలీబాల్ గవర్నమెంట్ ను నిర్వహించడం జరిగింద న్నారులి. ఈ కార్యక్రమం సందర్భంగా నిర్వాహకులు పత్తి సాయికుమార్ మాట్లాడుతూ.... నేటి యువత ఎక్కువ సమయం మొబైల్ ఫోన్ల కే కేటాయిస్తూ విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారని అన్నా రు. యువత చెడు వ్యాసనాలకు దూరం ఉంటూ శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాం తాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభాను వెలికి తీయడంతో పాటు యువతలో ఐక్యమత్యం క్రమశిక్షణ పోటీతత్వం ఇలాంటి క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడతా య ని తెలిపారు. యువత క్రీడలతోపాటు చదువులో రాణించాలని ఆయన యువతకు కోరారు. ఈ కార్య క్రమంలో కోటగిరి మండల సర్పంచ్ల ఫోరం అధ్య క్షులుబర్ల మధుకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అని ల్ కులకర్ణి విశ్రాంతి ఉపాధ్యాయుడు టోర్నమెంట్ ని ర్వాహకులు పత్తి సాయి కుమార్ దినేష్ ఫణింద్ర రేహాన్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులు ,వివిధ గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి లో పలు సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించిన

- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, నవంబర్ 9 (తెలంగాణ పత్రిక):

ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమకు సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతతో

నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32 ఫిర్యాదులు వినతులు అందాయని వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ డిఆర్ఓ కె.వై ప్రసాద్ ఆర్డీఓలు మధుసూదన్ జీవాకర్ రెడ్డి నరసింహారావు జిల్లా వివిధ శాఖల అధికారులు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుకు తప్పిన ఘోర ప్రమాదం

-అదుపుతప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు, కారు
-ఆర్టీసీ డ్రైవర్ బి రాజు అప్రమత్తంతో తప్పిన పెద్ద ప్రమాదం

కామారెడ్డి, నవంబర్ 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా గాంధారి మండల గుడిమెట్ శివారులో సోమవారం అదుపుతప్పి పంట పొలాలకు దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు కారు. సోమవారం ఉదయం కామారెడ్డి నుండి బాన్సువాడకు 16 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఆర్టీసీ బస్సు గుడిమెట్



శివారు ప్రాంతంలో రాగానే బస్సు వెనుకాలే వస్తున్న కారు బస్సును ఓవర్ టేక్ చేయబోగా ఆర్టీసీ బస్సుకు కొద్దిగా తగిలించడంతో రెండు వాహనాలు రోడ్డు కిందికి దూసుకెళ్లాయి ఈ క్రమంలో బస్సులో ప్రయాణిస్తున్న ఇద్దరికీ స్వల్ప గాయాలయ్యాయి ఇద్దరినీ చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి ఆర్టీసీ బస్సులో తరలించారు కామారెడ్డి ఆర్టీసీ డిఎం ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలు కండక్టర్ ప్రయాణికుల ఫోన్ నెంబర్ తీసుకొని ఆర్టీసీ ప్రమాదం ఎలా జరిగిందో అడిగి తెలుసుకున్నాడు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ బి రాజు తప్పులేదు అని ఆర్టీసీ బస్సులు ప్రయాణిస్తున్న ప్రయాణికులు తెలిపారు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న 16 మందిలో ఇద్దరికీ స్వల్ప గాయాలైనట్టు అయిన తెలిపారు.

గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల, నవంబర్ 9 (తెలంగాణ పత్రిక):

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన ప్రభుదేవుకు అభినందనల వెల్లువ

ధర్మసాగర్, నవంబర్ 9 (తెలంగాణ పత్రిక):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ గ్రామానికి చెందిన గంగారపు శ్రీనివాస్ కుమారుడు ప్రభుదేవు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 400 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో అభినందనల వెల్లువ కొనసాగుతోంది. ఈ నెల 12న మధ్యప్రదేశ్‌లోని శివపురిలో జరగనున్న జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ఐ పోటీల్లో 400 మీటర్ల పరుగు, 400 మీటర్ల రిలే విభాగాల్లో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రభుదేవు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య ప్రభుదేవును అభినందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెసరు రమేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ప్రభుదేవును అభినందించారు. అలాగే ధర్మసాగర్‌లోని సెయింట్ ఆంటోనీ దేవాలయంలో ఫాదర్ జోజి బాబు, సంఘ పెద్దల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుదేవు తల్లిదండ్రులు గంగారపు శ్రీనివాస్, ప్రశాంత, కళాశాల ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్, అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, సంఘ పెద్దలు పాల్గొని జాతీయస్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మె నేటికీ 28వ రోజుకు చేరింది

కరీంనగర్ జిల్లా నవంబర్ 9 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



కరీంనగర్ కలెక్టరేట్ వద్ద నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమ్మె కొనసాగుతోంది నేటి సోమవారము కు 28 రోజులుగా శాంతియుతంగా మా సమస్యలపై పోరాడుతున్న ఈ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం లేనందున వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణ వేతనాల పెంపు ఉద్యోగ భద్రత కల్పించాలని వారి ప్రధాన డిమాండ్లతో ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు కానీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేకుండా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం మాపై కనికరించి ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో నిరవధిక సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ప్రజా సమస్యలపై పోరాడుదాం

-- పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్దాం!
పార్టీ కార్యకర్తలకు -- కుతాడి శివరాజ్ పిలుపు



కరీంనగర్ జిల్లా నవంబర్ 9 (తెలంగాణ పత్రికా ప్రతినిధి)

కరీంనగర్ పట్టణంలోని తెలంగాణ జనతా పార్టీ (టీజేపి) రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జనతా పార్టీ (టీజేపి) ఏర్పడిందని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రజల హక్కుల సాధన కోసం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజా ఉద్యమాల ద్వారా తెలంగాణ జనతా పార్టీ (టీజేపి) ని మరింత బలోపేతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనతా పార్టీ (టిజేపి) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజయ్. జిల్లా ఉపాధ్యక్షుడు బెజ్జంకి అంజయ్య. వరంగల్ జిల్లా ఇంచార్జ్ ముత్యం అశోక్ రెడ్డి. టి వినోద్ కుమార్. ఉపేందర్. రమేష్ గౌడ్. ఆనందం రెడ్డి. శ్రీనివాస్. శివకుమార్. రఘు యాదవ్. గందే కొమురయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ మహాలక్ష్మీ పూజ మహోత్సవం



ముధోల్: 09నవంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ తో పాటు ఆయా గ్రామాల్లో శ్రీ మహాలక్ష్మి పూజ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. దీపావళి పండుగకు ముందుగా లక్ష్మీ పూజను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.రాత్రి సమయంలో వ్యాపారస్తులు తమ తమ షాపుల్లో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య లక్ష్మీ అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కరుణా కటాక్షంతో వ్యాపారంలో లాభాలు రావాలని వేడుకున్నారు.అదేవిధంగా ఇళ్లల్లో సైతం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయురారోగ్యాలతో పాటు పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారికి తీర్థ ప్రసాదాలతో పాటు స్వీట్లు పంపిణీ చేశారు. దుకాణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. వ్యాపార సముదాయం ముందు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

జైపల్లి శివారులో భూమి రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన హీరో శర్వానంద్



తెలంగాణ పత్రిక చారకొండ

నాగర్ కర్నూల్ జిల్లా చాలా కొండ మండలంలో ప్రముఖ సినీ హీరో శర్వానంద్ జైపల్లి గ్రామ శివారులో భూమి రిజిస్ట్రేషన్ నిమిత్తం ఈరోజు విచ్చేశారు. జైపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 148లో మొత్తం 25 ఎకరాల భూమిని కొనుగోలు చేసే ప్రక్రియలో భాగంగా, గతంలో 29-08-2026న 17 ఎకరాల భూమికి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.ఇందులో భాగంగా సోమవారం రోజున మరో 4 ఎకరాల 10 గుంటల భూమికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను ఆయనకు ఎమ్మార్వో ఉమా అందజేశారు.

ఎల్.జి రామ్ హెల్త్ కేర్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా వాల్మీకి ఆవాసంలో అన్నదానం





జగిత్యాల, నవంబర్ 9 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల ప్రముఖ వ్యాపార వేత్త ఎల్.జి రామ్ హెల్త్ కేర్ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ కీ.శే. ఎల్.జి రామ్ వారి అల్లుడు పోరండ్ల ప్రభాకర్ జయంతి సందర్భంగా వాల్మీకి ఆవాసంలో విద్యార్థులకు అన్నదానం స్వీట్లు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ తండ్రి బావ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాల్మీకి ఆవాసంలో విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చెసి ఆవాసంలోని విద్యార్థులకు ఒక్కరోజు భోజనం ఖర్చు అందజేసి వారికి స్వీట్లు మరియు పండ్లను పంపిణీ చేశారు. ఎల్.జి రామ్ సామాజిక కార్యక్రమాల్లో భాగంగా జగిత్యాల నియోజవర్గ పేద ప్రజలకు ఎల్.జీ రామ్ హెల్త్ కేర్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా 35 వేల కుటుంబాలకు ఆరోగ్య బీమా పాలసీ ప్రమాద భీమా చేయించి ఆరోగ్య బీమా ద్వారా 6 వేల కుటుంబాలు ప్రమాద బీమా పాలసీ 20 మంది కుటుంబాలకు ఆర్థికంగా లబ్ధి చేకూర్చి అండగా నిలిచారని తెలిపారు. టాక్సీ డ్రైవర్లకు కారు డ్రైవర్లకు ప్రమాద బీమా చేయించి ఇటీవల కాలంలో వారి స్మారకార్థం సొసైటీ ద్వారా కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు హెల్త్ క్యాంపు నిర్వహించి డెంటల్ కిట్లు అందజేయడం జరిగిందని అపోలో రిచ్ కరీంనగర్ ద్వారా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వాల్మీకి ఆవాస నిర్వాహకులు బిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ శ్రీనివాస్ జగిత్యాల పట్టణ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ కోరుకంటి రాము వొళ్ళేం మల్లేశం వొళ్ళాల గంగాధర్ వనమాల నిరంజన్ గాజుల శ్రీనివాస్ గంగిపెల్లి వేణుమాధవ్ గంగిపెల్లి శేఖర్ పెండం గంగాధర్ వావిలాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సామాన్య కుటుంబాలకు కొండంత అండగా ప్రభుత్వం







తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 9:

అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో 123 మంది లబ్ధిదారులకు రూ.1.02 కోట్ల విలువైన చెక్కులను అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పంపిణీ చేశారు. వీటిలో 87 మందికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.87.10 లక్షల చెక్కులు, 36 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.15.60 లక్షల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేస్తారంటూ గతంలో ప్రతిపక్షాలు చేసిన ప్రచారంలో ఎలాంటి నిజం లేదని తేల్చి చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ, ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమ పథకాలన్నింటినీ కొనసాగిస్తున్నామని వెల్లడించారు. మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహకాలు ఎంతో దోహదపడుతున్నాయని చెప్పారు. గ్రామీణ మహిళల సాధికారత కోసం ప్రతి గ్రామంలో మహిళా సంఘాలకు భవనాలను నిర్మిస్తున్నామని, ఇప్పటికే 70 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఇటీవల సంభవించిన తుఫాన్ వల్ల దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, ఇతర సదుపాయాల పునరుద్ధరణకు తక్షణమే చర్యలు తీసుకున్నామని వివరించారు. రెండు రోజుల్లోనే నియోజకవర్గానికి అవసరమైన నిధులను కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులకు నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నెమలిపేట ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే జారె అడుగులు



-35 లక్షల రూపాయలతో నూతన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన
-కాలువకు ఇరువైపులా పటిష్టమైన కాంక్రీటు గోడల నిర్మాణానికి త్వరలో చర్యలు
-రెండు రోజుల్లోనే అనుమతులు తీసుకొచ్చి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

తెలంగాణ పత్రిక । దమ్మపేట । నవంబర్ 9

సోమవారం దమ్మపేట మండలంలోని నెమలిపేట గ్రామ ప్రజలు వర్షాకాలంలో ఏళ్లుగా ఎదుర్కొంటున్న ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించి, సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టారు. దమ్మపేట పంచాయతీ పరిధిలోని నెమలిపేట గ్రామంలో ఇటీవల రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పర్యటించి ముంపు సమస్యకు



గల కారణాలను పరిశీలించారు. గ్రామ సమీపంలోని కాలువపై ఉన్న పాత వంతెన ఇరుకుగా ఉండటంతో వర్షపు నీరు సజావుగా దిగువకు వెళ్లలేక గ్రామంలోకి చేరి ముంపునకు కారణమవుతున్నట్లు గుర్తించారు. దీంతో పాత వంతెన స్థానంలో నూతన వంతెన నిర్మించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఎమ్మెల్యే చొరవతో కేవలం రెండు రోజుల్లోనే రూ.35 లక్షల నిధులతో నూతన వంతెన నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయి. దీంతో సోమవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నూతన వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.

కాలువకు ఇరువైపులా రక్షణ గోడలు

వంతెన నిర్మాణంతో పాటు భవిష్యత్తులో భారీ వర్షాలు కురిసినా వరద నీరు గ్రామంలోకి ప్రవేశించకుండా కాలువకు ఇరువైపులా పటిష్టమైన కాంక్రీటు గోడలు నిర్మించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే గుర్తించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను కూడా ప్రభుత్వానికి పంపించారు. త్వరలోనే ఈ పనులకు అనుమతులు పొంది నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోనున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను స్వయంగా పరిశీలించి, తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడంతో నెమలిపేట గ్రామ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ నిర్మాణాలతో వర్షాకాలంలో ముంపు ముప్పు తప్పడంతో పాటు గ్రామ ప్రజలకు శాశ్వత ఉపశమనం లభించనుంది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కక్కిరాల రమేష్, స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, పట్టణ అధ్యక్షుడు చిన్నశెట్టి చిట్టిబాబు, ఉపసర్పంచ్ ఆంగోత్ శ్రీనివాస రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దక్షిణాసియా పారా త్రోబాల్ పోటీలకు భూపతిపూర్ యువకుడు కోమటిరెడ్డి రవిష్ రెడ్డి

భారతదేశం తరఫున శ్రీలంకలో ప్రాతినిధ్యం -- గ్రామానికి గర్వకారణం

రాయికల్ మండల నవంబర్ 09(తెలంగాణ పత్రిక)

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన కోమటిరెడ్డి రవిష్ రెడ్డి అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. శ్రీలంకలోని ప్రసిద్ధ రత్నాల నగరం రత్నపుర (గేమ్ సిటీ) వేదికగా నవంబర్ 19, 20 తేదీల్లో నిర్వహించనున్న 2వ సౌత్ ఏషియన్ పారా త్రోబాల్ పోటీల్లో ఆయన భారత జట్టు తరఫున పాల్గొననున్నారు. శారీరక వైకల్యాన్ని అధిగమించి క్రీడారంగంలో తన ప్రతిభను చాటుకుంటూ అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడం విశేషం.ఒకప్పుడు ప్రమాదం కారణంగా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాన్ని కోల్పోయినప్పటికీ, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా మొక్కవోని దీక్షతో



ముందుకు సాగారు. ఎదురైన కష్టాలను అధిగమిస్తూ క్రీడారంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, నేడు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదిగారు. ఒకవైపు వ్యాయామ ఉపాధ్యాయుడిగా విద్యార్థులను రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు సన్నద్ధం చేస్తూ, మరోవైపు స్వయంగా అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడిగా ఎదిగి భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించడానికి సిద్ధమవుతున్నారు. భూపతిపూర్ గ్రామం నుంచి అంతర్జాతీయ క్రీడా వేదిక వరకు ఆయన సాగిస్తున్న ప్రయాణం యువతకు స్ఫూర్తిదాయకం. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు రవిష్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తూ పోటీల్లో విజయం సాధించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

విద్యార్థుల క్రీడాభివృద్ధికి దాతృత్వ హస్తం

-నర్మెట ప్రాథమిక పాఠశాలకు రూ.10 వేల విలువైన క్రీడా సామగ్రి వితరణ

నంగునూరు, నవంబరు 9(తెలంగాణ పత్రిక):



ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభ్యున్నతికి దాతలు అందించే సహకారం ఎంతో ప్రోత్సాహకరమని సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ అన్నారు. విద్యార్థుల్లో చదువుతోపాటు క్రీడా నైపుణ్యాలను పెంపొందించాలనే ఉద్దేశంతో అప్పలాయ చెరువు గ్రామానికి చెందిన జిన్నా సతీశ్ రెడ్డి రూ. 10 వేల విలువైన క్రీడా సామగ్రిని పాఠశాలకు వితరణ చేశారు. విద్యార్థుల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకుంటూ సతీష్ రెడ్డి స్వచ్ఛందంగా ఈ క్రీడా సామగ్రిని అందించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి, క్రమశిక్షణకు, ఆత్మవిశ్వాసానికి దోహదపడతాయని తెలిపారు. ఇలాంటి ప్రోత్సాహం విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందిస్తుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సతీశ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం తనవంతు సహకారం అందించిన ఆయన ఔదార్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ స్వాతి బాబు హాజరయ్యారు. పాఠశాల విద్యార్థుల కోసం క్రీడా సామగ్రిని అందించిన జిన్నా సతీశ్ రెడ్డిని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో గ్రామస్తులు, దాతలు భాగస్వాములు కావడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గడీల లలిత, హర్షద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు

-మూడు కేసులు నమోదు13 మంది అరెస్ట్

కామారెడ్డి ,నవంబర్ 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల పరిధిలో జూదం కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు ఆదివారం రాత్రి సదాశివనగర్ పోలీసులు మండలంలోని వివిధ గ్రామాల శివారుల్లో దాడులు నిర్వహించారు.విశ్వసనీయ సమాచారం మేరకు భూంపల్లి , పద్మాజీవాడి, మల్లుపేట్ గ్రామాల శివారుల్లో నిర్వహించిన దాడుల్లో జూదం ఆడుతున్న 13 మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని, వారిపై మూడు కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో నగదు, మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై పుష్పరాజ్ మాట్లాడుతూ, జూదానికి బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని కుటుంబాలను రోడ్డున పడనీయొద్దని జూదం జీవితాన్ని చిన్నాభిన్నం చేసే వ్యసనాలకు యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ సూచించారు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని, జూదం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఇలాంటి కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ కోరారు.

నేటి నుంచే కార్తీక మాసం పూజలు

-కార్తీక మాసం విశిష్టత!

-కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి,నవంబర్9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



చంద్రుడు పూర్ణుడైఏనక్షత్రంలో ఉంటాడో ఆ నక్షత్రం పేరుతో కార్తీకమాసం అనేపేరు వచ్చింది గంగానది కన్నా గొప్పనది, వేదాలకు సమానమైన శాస్త్రాలు, విష్ణువు దేవునితోసమా నమైన దేవుడు లేడని పురాణాల వచనం.ఈ సంత్సరం నవం బర్ 9 నాడు ప్రారంభం అయ్యి డిసెంబర్ 8 వరకు కార్తీక మాసం. శివ కేశవులకు అ త్యంత ప్రీతిక రమైన మాసం రుద్రాభిషేకాలు, విశేష అర్చన లు, రుద్రం, లక్ష బిల్వార్చనలు ఈ మాసంలో చేస్తారు. వీటి అన్నింటికీ శివు డు సంతోషుడై భక్తుల అధిష్టాలను తీరుస్తాడు. కనుక శివునికి 'అశుతోషుడు' అనే పేరు వచ్చింది. చివరికి భక్తితో చెంబెడు నీళ్లు పోసిన సంతృప్తి చెం దుతాడు. అందు కే శివుని అభిషేకప్రియుడు అంటారు.విష్ణువు అలంకార ప్రియుడు. ఎవరై తే బిల్వ దళ ములతో శివుని పూజించిన లక్షల సంవత్సరాలు స్వర్గంలో జీవించవచ్చు అనే ప్రతితి ఉంది.ప్రదోషకాలంలో పర మేశ్వరుడు ఏకకాలంలో రెండు రూపాయలను ప్రదర్శి స్తాడు. ఎడమ భాగాన పార్వతి కుడి భాగాన పరమేశ్వరుడు దర్శనమిస్తాడు అర్ధనారీ శ్వరు డు గా దర్శనమిచ్చు కాలం ప్రదోషకాలం తులసి దళాలతో శ్రీమహా విష్ణువును కార్తీకమాసం లో పూజిస్తే ముక్తిదాయకం అందు కే కార్తీక మాసాన్ని దామో దర ప్రత్యర్థం అంటారు. ఈ మాసంలో ఏప్రత దీక్ష అనుసరించిన ఏ మంత్ర దీక్ష తీసుకున్నసత్ఫలితాలువస్తాయి.కార్తీక దీపాలను వెలిగించడం దీపదానం చెయ్యడం వల్ల సకల జీవరా శులు,రాళ్లు రప్ప లు,వృక్షాలు కూడా ముక్తిని పొందుతాయి.ఈ నెలలో ప్రతి సోమవారం,ఏకాదశి,ద్వాదశి,పూర్ణిమలు విశేష ప్రాధాన్య తనుకల్గిఉంటాయి.ఈ మాసం లోనే ఆకాశదీపం పెడతారు. కనీసం కొన్ని ప్రత్యేక దినాల



ల్లోనదిస్నానముచెయ్యడం వలన అనేక వృక్ష మూలిక లు నీటి లో కరిగి మనకు ఆరోగ్యాన్ని ఇస్తాయి. శాస్త్రీయంగా సంస్కృతి పరంగా కార్తీక మా సం చాలా ముఖ్యమైనది.

పేదల సొంతింటి కలలో.. దీపావళి వెలుగులు!

-ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారుల సంబురాలు..

-సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

నంగునూరు, నవంబరు 9(తెలంగాణ పత్రిక):





ఏళ్ల తరబడి సొంతింటి కోసం ఎదురు చూసిన పేద కుటుంబాల జీవితాల్లో ఇందిరమ్మ ఇళ్లు కొత్త వెలుగులు నింపాయి. సొంతింటి కల సాకారం కావడంతో ఈ ఏడాది దీపావళి పండుగను తమ కొత్త ఇళ్లలో ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంతో పాటు సిద్ధన్నపేట గ్రామాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులు దీపాలు వెలిగించి, కాకర పువ్వొత్తులు, చిచ్చుబుడ్లు కాలుస్తూ పండుగ సంబురాలు ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంగునూరులో ముఖ్య అతిథిగా టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, సిద్ధన్నపేటలో గ్రామ సర్పంచి సంగు పురేందర్, ఉప సర్పంచి చిలుకల తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు చిలుకల రాజిరెడ్డి, కందికట్ల రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవులపల్లి యాదగిరి, సంగు పురేందర్ మాట్లాడుతూ.. పేదల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం సాకారం చేస్తోందన్నారు. కొత్త ఇంట్లో దీపావళి పండుగ జరుపుకోవడం లబ్ధిదారుల జీవితాల్లో మరిచిపోలేని మధురానుభూతిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. పేదల ముఖాల్లో చిరునవ్వులు చూడటమే ప్రభుత్వ సంక్షేమ లక్ష్యమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంతో తమ జీవితాల్లో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీపావళి సంబురాల సందర్భంగా ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సహకరించిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, మైనంపల్లి హనుమంతరావు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు దాసరి కిషన్, అనరాజు నాగరాజు, చెలికాని యాదగిరి, తుపాకుల శ్రీనివాస్, ఎండీ ఏజాజ్ ఉద్దీన్, సిద్ధన్నపేట గ్రామపంచాయతీ సిబ్బంది పరకాల కనకారెడ్డి, దేవులపల్లి మల్లయ్య సంబంధిత అధికారులు, వార్డు సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు

కరీంనగర్ నవంబర్ 9 తెలంగాణ పత్రిక



క్రీడా పోటీలు ఈనెల11 న స్థానిక అంబేద్కర్ స్టేడియంలో అండర్ 14 అండర్ 17 బాయ్స్ అండ్ గర్ల్స్ నెట్ బాల్ సాఫ్ట్బాల్(erstwhile karimnagar District)బ్యాడ్మింటన్ మరియు చైతన్య క్లబ్ భగత్ నగర్ లో చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ జి ఎఫ్ కార్యదర్శి బన్సీలాల్ తెలిపారు.

గోండు ఆదివాసీల సంప్రదాయాలకు అద్దం పట్టిన దీపావళి వేడుకలు

-జగన్నాథ్‌పూర్‌లో అంగరంగ వైభవంగా హేత్మ గుస్సాడ్ దండారి ఉత్సవాలు



రాయికల్ మండల నవంబర్ 09(తెలంగాణ పత్రిక):

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్‌పూర్ గ్రామంలో గోండు ఆదివాసీలు తమ ఆరాధ్య దైవమైన హేత్మను సంప్రదాయబద్ధంగా పూజిస్తూ గుస్సాడ్ దండారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు, నెమలి ఈకల అలంకరణలు, డప్పుల మోతలు, ప్రత్యేక వేషధారణలతో సాగిన గుస్సాడ్ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆదివాసీల ఆధ్యాత్మిక విశ్వాసాలు, పూర్వీకుల ఆచారాలు, సంస్కృతి సంప్రదాయాలకు ఈ వేడుకలు అద్దం పట్టాయి. ఈ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌కు చెందిన 'నేను సైతం ఛాయాచిత్ర ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ' అధినేత రామకృష్ణ చారి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం గ్రామాన్ని సందర్శించి ఉత్సవాల్లో పాల్గొంది. ఆదివాసీల అపురూపమైన సంస్కృతి, సంప్రదాయాలను అభినందిస్తూ గ్రామ పెద్దలు, సర్పంచ్ పరచ శంకర్, పాలకవర్గ సభ్యులు, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పరచ శంకర్ మాట్లాడుతూ, తమ కులదైవమైన హేత్మను తాతముత్తాతల కాలం నుంచి వస్తున్న ఆచారాల ప్రకారం భక్తిశ్రద్ధలతో పూజిస్తున్నామని, గ్రామస్తులంతా ఐకమత్యంతో సంప్రదాయాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. తమ సంస్కృతి, ఆచారాలకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చి, ఉత్సవాల నిర్వహణకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఆదివాసీల కళలు, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ మండలోజు శ్రీనివాస్, నేను సైతం ఛాయాచిత్ర డైరెక్టర్ కె. ప్రభాకర్ రెడ్డి, ఫ్యాకల్టీ ఇరుకుల వీరేశం నేత, సీనియర్ ఛాయాచిత్ర కారుడు దురిశెట్టి శ్రీనివాస్, వరంగల్ ఇంద్రారెడ్డి, మ్యాన మనోహర్, తూర్పాటి సత్యనారాయణ, వడ్లూరి రవీందర్, వెంకట్రావుపేట సర్పంచ్ వెంకటేష్, గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, కుల పెద్దలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్ఎల్ఎం నిధుల దుర్వినియోగంపై కలెక్టర్కు ఫిర్యాదు

కరీంనగర్ జిల్లా నవంబర్ 9 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



కరీంనగర్ జిల్లాలో నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకంలో అక్రమాలు జరిగాయని దీనిపై పూర్తిగా విచారణ జరపాలని AIFB జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు ఈ మేరకు కలెక్టర్ చిత్రా మిశ్రాకు ఈరోజు జరిగిన ప్రజావాణిలో తను ఫిర్యాదు చేశారు జిల్లా మొత్తంలో 40 ప్రాజెక్టుల్లో షెడ్లు, మరియు జీవాలు, లేకున్నా తప్పుడు నివేదికలతో నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు సంబంధిత పశుసంవర్ధక శాఖ అధికారులపై మరియు బ్యాంకు అధికారులపై వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ.

రాయికల్ మండల నవంబర్ 09(తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి శ్రీ వై. రమేష్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడి వారి విద్యా ప్రగతిని సమీక్షించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఫర్స్ హాజరు నమోదు ప్రక్రియను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, నాణ్యమైన బోధన అందించాలని, ప్రత్యేక పునశ్చరణ తరగతులు ఇంటెన్షివ్ రెవిజన్ క్లాస్సెస్ నిర్వహించాలని, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించాలని, ఇంటర్మీడియట్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా సమష్టి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల,ఏజిమ్ సీ రాజేష్,మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మాదిగ విద్యార్థి సమాఖ్య ధర్మసాగర్ మండల నూతన కమిటీ ఎన్నిక



ధర్మసాగర్, నవంబర్ 9 (తెలంగాణ పత్రిక):

మాదిగ విద్యార్థులు విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణిస్తూ సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి ఎం ఎస్ ఎఫ్ అనుబంధ సంఘాల హనుమకొండ జిల్లా ఇంచార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ పిలుపునిచ్చారు. ధర్మసాగర్ ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో సింగారపు పవన్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన ఎం ఎస్ ఎఫ్ మండల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా లభిస్తున్న రిజర్వేషన్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, మంద కృష్ణ మాదిగ వర్గీకరణ కోసం చేసిన పోరాటాన్ని మరువకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఇంచార్జ్ తడుగుల విజయ్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ మండల ఇంచార్జ్ గంగారపు శ్రీనివాస్ మాదిగ పాల్గొన్నారు.అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొయ్యడ గౌతం మాదిగ, అధికార ప్రతినిధిగా కొలిపాక సర్జన్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా కనకం అక్షిత మాదిగ, ఉపాధ్యక్షులుగా కుర్సపల్లి ఆదిత్య మాదిగ, కందుకూరి సందేశ్ వర్మ మాదిగ, పసునూరి వికాస్ మాదిగ, కార్యదర్శిగా వాస్కుల రోహిత్ మాదిగ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ , ఎం ఎస్ ఎఫ్ హనుమకొండ జిల్లా కో ఇంచార్జ్ బొడ్డు శాంతిసాగర్ మాదిగ, గొల్లపల్లి అనిల్ మాదిగ, సోంపల్లి అన్వేష్ మాదిగ, వక్కల అక్షిత్ మాదిగ, కనకం అనిల్ మాదిగ, నక్క ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

యూపఈలో ఉద్యోగ అవకాశాలు Y తిరుపతిరావు

కరీంనగర్ జిల్లా నవంబర్ 9 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు యూఏఈ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు కరీంనగర్ జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయ అధికారి వై తిరుపతిరావు తెలిపారు టామ్ కం ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన ఈరోజు ఒక ప్రకటనలో తెలిపారు ఈ ఉద్యోగ అవకాశాలు పొందే యువత వయోపరిమితి 22 సంవత్సరాల నుంచి 42 సంవత్సరాల వరకు ఉండాలి ఈ ఉద్యోగాలకు ఒప్పంద కాల పరిమితి 2 సంవత్సరాలు వీరికి యూఏఈ వెళ్లడానికి ఉచిత విమాన టికెట్టు, మరియు వసతి భోజనము, రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి పండుగ



ముధోల్: 09నవంబర్(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ఎంతో ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసింది. దీంట్లో భాగంగా దీపావళి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ళను పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లల్లో దీపావళి వెలుగులను వెలిగించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఎస్.కె నాజిమ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్, మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్లల్లో దీపావళి పండుగను ఘనంగా నిర్వహించామన్నారు. పేదింటి కల కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లతో పాటు సంక్షేమ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లె నాగేష్, బాబు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులతో దీపావళి జరుపుకున్న
-జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

హైదరాబాద్, నవంబర్ 9 (జూబ్లీ హిల్స్, తెలంగాణ పత్రిక) :



జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా దీపావళి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా, ఆయన తన నివాసంలో కుటుంబంతో కలిసి సాంప్రదాయ లక్ష్మీదేవి పూజ నిర్వహించారు. అనంతరం, బాణాసంచా కాలుస్తూ, సంతోషాన్ని, ఐక్యతను పంచుకుంటూ పండుగను ఘనంగా జరుపుకున్నారు. కుటుంబ సభ్యుల మధ్య ఆప్యాయత, ఆనందం, అనురాగాలతో నిండిన పండుగ వాతావరణంలో దీపావళి వేడుకలు జరిగాయి.

ప్రజావాణి అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించేది లేదు

-ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు సకాలంలో న్యాయం చేయాలి

-జిల్లా అధికారులకు కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 9, (తెలంగాణ పత్రిక)

ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ప్రజావాణిలో అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్‌కు వివరించి అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ప్రజలు సమర్పించిన దరఖాస్తులపై తక్షణమే స్పందించాలని సూచించారు.



ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయకుండా బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 26 ఫిర్యాదులు అందాయి. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 19 అర్జీలు ఉండగా, ఇతర శాఖలకు సంబంధించి 7 ఫిర్యాదులు అందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు డాక్టర్ కె. కిరణ్మయి, చంద్ర రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఎల్ నినోను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

-సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా నీటి వనరుల బలోపేతం.

-వైరా జలాశయం ద్వారా ఎనిమిది మండలాలకు తాగునీటి భరోసా.

-9,436 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి భద్రత..

20 చెరువుల్లో 1,058.65 మిలియన్ క్యూబిక్ ఫీట్ల నీటి నిల్వ.

-జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 9



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎల్ నినో ప్రభావంతో భవిష్యత్తులో వర్షాభావ, కరువు పరిస్థితులు ఏర్పడి నప్పటికీ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా కల్పించడమే ప్రధాన లక్ష్యంగా అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను జిల్లాలోని జలాశయాలు, చెరువులకు మళ్లిస్తున్నట్లు పేర్కొన్నారు. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ నీటి నిల్వలను పెంచడం, భూగర్భ జలాలను రీఛార్జ్ చేయడం, సాగునీటి వనరులను పరిరక్షించడం వంటి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో వివరించారు. 2026-27 వ్యవసాయ సంవత్సరంలో ఎల్ నినో వాతావరణ పరిస్థితుల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని నీటి వనరుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కఠిన రాతి నేలల ప్రాంతాల్లో భూగర్భ జలమట్టాలు తగ్గిపోవడం, స్థానిక చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు అడుగంటడం వంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు తాగునీటి అవసరాలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గోదావరి జలాలను ప్రత్యామ్నాయ నీటి వనరుగా వినియోగించుకునేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం ఎంతగానో దోహదపడుతోందని వివరించారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా సుమారు 17,150 ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం కలిగిన వైరా జలాశయం నీటిమట్టం డెడ్ స్టోరేజ్ స్థాయికి చేరుకున్న నేపథ్యంలో సీతారామ ఎత్తిపోతల పథకంలోని రాజీవ్ కాలువ ద్వారా గోదావరి జలాలను మళ్లించి జలాశయాన్ని నింపేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ చర్యల ద్వారా వైరా పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని ఎనిమిది మండలాల ప్రజలకు తాగునీటి సరఫరాకు భరోసా కల్పించేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. వర్షాలు ఆశించిన స్థాయిలో కురవని పరిస్థితుల్లో కూడా గోదావరి జలాలను ప్రత్యామ్నాయంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు వీలవుతోందని అన్నారు . ప్రజలకు తాగునీరు అందించడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని, అందుకు అనుగుణంగా జలాశయాల్లో నీటి నిల్వలను కాపాడు కోవాలని, తాగునీటి అవసరాలకు సరిపడా నీటిని అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలను ముందుగానే అంచనా వేసి, ఎక్కడా సరఫరాలో అంతరాయం కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో భాగంగా అశ్వాపురం మండలంలోని బి.జి. కొత్తూరు పంప్ హౌస్-1 వద్ద ఖరీఫ్ 2026 సీజన్‌లో మొత్తం 1,604 గంటల పాటు భారీ మోటార్లను నిర్వహించి గోదావరి నది నుంచి 9.088 టీఎంసీల నీటిని ప్రధాన కాలువలోకి ఎత్తిపోసినట్లు కలెక్టర్ వివరించారు. అదేవిధంగా వి.కె. రామవరం వద్ద పంప్ హౌస్-2, కమలాపురం వద్ద పంప్ హౌస్-3 ద్వారా కూడా నీటిని వివిధ ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు. సంక్లిష్టమైన భౌగోళిక పరిస్థితులు ఉన్న ప్రాంతాలకు సైతం గోదావరి జలాలను మళ్లించడం ద్వారా నీటి కొరతను అధిగమించేందుకు ఈ పంపింగ్ కార్యకలాపాలు దోహదపడుతున్నాయని అన్నారు . ఈ నీటి మళ్లింపు ద్వారా ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, జూలూరుపాడు, సుజాతనగర్, తల్లాడ తదితర మండలాల్లోని నీటి వనరులకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు. నీటి లభ్యత తక్కువగా ఉండే ప్రాంతాల్లోని చెరువులు, జలాశయాలను నింపడం ద్వారా తాగునీటి అవసరాలకు అదనపు భరోసా కల్పించడంతో పాటు వ్యవసాయ అవసరాలకు కూడా నీరు అందుబాటులోకి వచ్చిందన్నారు. జిల్లాలో సీతారామ ఎత్తిపోతల పథకం ప్యాకేజీలు 4, 7, 8, 9 18ఎల్ రాజీవ్ కాలువ పరిధిలోని 20 మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో గోదావరి జలాలను నిల్వ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ చెరువుల్లో మొత్తం 1,058.65 మిలియన్ క్యూబిక్ ఫీట్ల నీటిని నింపడం ద్వారా ప్రత్యక్షంగా 9,436 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి భద్రత కల్పించినట్లు వివరించారు. ములకలపల్లి మండలంలోని ఏడుళ్లవాగు చెరువు, పెద్దయ్య చెరువు, శ్రీరాములు చెరువు, తుమ్మకుంట, ఊరచెరువు, ఏడుళ్ల చెరువుల్లో నీటిని నిల్వ చేసినట్లు తెలిపారు. అన్నపురెడ్డిపల్లి మండ లంలోని వెంగళరావు సాగర్, పెద్దచెరువు, అన్నదై వం ప్రాజెక్టు, చంద్రుగొండ మండలంలోని మద్దు కూరు ప్రాజెక్టు, జంట్లకుంట, గంద్ర వీరయ్య కుంట, శనగకుంట, జూలూరుపాడు మండలంలోని మేడికుంట, ఎర్రవాగు ప్రాజెక్టు, శనగచెరువు, సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం ప్రాజెక్టు, తల్లాడ మండలంలోని సుబ్బమ్మ చెరువు, బ్రాహ్మణపల్లి చెరువు, ఓర చెరువుల్లో నీటి నిల్వలను పెంచినట్లు తెలిపారు . చెరువుల్లో నీటిని నిల్వ చేయడం వల్ల ఆయా గ్రామాల్లోని రైతులకు సాగునీటి భరోసా లభించడంతో పాటు పశువుల అవసరాలకు, స్థానిక నీటి వనరుల వినియోగానికి కూడా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా వర్షాభావ పరిస్థితుల్లో చెరువుల్లో నీటి నిల్వలు అందుబాటులో ఉండటం వల్ల వ్యవసాయానికి ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించవచ్చని తెలిపారు . జిల్లాలోని కఠిన రాతి నేలల ప్రాంతాల్లో చెరువులు, కాలువల్లో నీటిని నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలాల రీఛార్జ్‌కు అవకాశం ఏర్పడుతుందని కలెక్టర్ తెలిపారు. చెరువుల్లో నీటి నిల్వలు పెరగడం వల్ల పరిసర ప్రాంతాల్లోని బావులు, బోరుబావుల్లో భూగర్భ జలమట్టాలు పెరిగేందుకు దోహదపడుతుందని వివరించారు. తద్వారా వ్యవసాయ అవసరాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి వనరుల లభ్యత మెరుగుపడుతుందని అన్నారు . నీటి వనరులను ప్రస్తుత అవసరాలకే కాకుండా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వర్షాకాలంలో లభించే నీటిని గరిష్టంగా నిల్వ చేసుకోవడం, చెరువుల పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోవడం, భూగర్భ జలాల పెంపునకు అనువైన చర్యలు చేపట్టడం ద్వారా కరువు ప్రభావాన్ని తగ్గించవచ్చని తెలిపారు. నీతారామ ఎత్తిపోతల పథకంలోని రాజీవ్ కాలువ ద్వారా మళ్లించిన గోదావరి జలాలు ఖమ్మం జిల్లాలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ చివరి ఆయకట్టు ప్రాంతాలకు కూడా ప్రయోజనం చేకూర్చాయని కలెక్టర్ తెలిపారు. చివరి ఆయకట్టులో నీటి కొరత కారణంగా పంటలు ఎండిపోయే పరిస్థితులను నివారించేందుకు గోదావరి జలాలను వినియోగించినట్లు వివరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని 123 చిన్న నీటిపారుదల చెరువుల్లో 3,967 మిలియన్ క్యూబిక్ ఫీట్ల నీటిని నిల్వ చేయడం ద్వారా 11,965 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడంతో పాటు వైరా ప్రాజెక్టు పరిధిలో సుమారు 5 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి భద్రత కల్పించినట్లు తెలిపారు . ఎల్ నినో ప్రభావంతో భవిష్యత్తులో వర్షాభావ పరిస్థితులు తీవ్రతరమైనప్పటికీ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అందుకు అనుగుణంగా నీటి నిల్వలను అందుబాటులో ఉంచాలని సూచించారు. తాగునీటి సరఫరా పైప్‌లైన్లలో లీకేజీలను అరికట్టాలని, అవసరమైన చోట తక్షణ మరమ్మతులు చేపట్టాలని, తాగునీటి వనరులను క్రమం తప్పకుండా పరిశీలించాలని తెలిపారు. నీటి వృథాను నివారించడంతో పాటు ప్రజలకు నీటి పొదుపుపై అవగాహన కల్పించాలని సూచించారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవడం వల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తాగునీటి భద్రతకు భరోసా కల్పించడంతో పాటు 20 చెరువుల్లో నీటి నిల్వలను పెంచడం, 9,436 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి భద్రత కల్పించడం, భూగర్భ జలాల పెంపునకు దోహదపడటం సాధ్యమైందని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.

కామారం కౌండిన్య గౌడ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

-అధ్యక్షులుగా మూల మధుకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బూర వరుణ్ గౌడ్

ఆత్మకూరు నవంబర్ 09, (తెలంగాణ పత్రిక):



కౌండిన్య గౌడ సంఘం కామారం గ్రామ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మూల కృష్ణమూర్తి గౌడ్, అధ్యక్షులుగా మూల మధుకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బూర వరుణ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా నర్మేటి రాజేష్ గౌడ్, కోశాధికారిగా నర్మేటి రవితేజ గౌడ్ ఎన్నికయ్యారు. ఇతర కార్యవర్గ సభ్యులు, పర్యవేక్షణ సభ్యులను సైతం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, ఐక్యతకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. అందరి సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

ఆపదలో ఉన్న చిన్నారికి ఆపన్నహస్తం!

-ఎనిమిదేళ్ల బాలుడి కుటుంబానికి రూ.7 వేల ఆర్థిక సాయం
-మిత్రుల సహకారంతో మానవత్వం చాటుకున్న రంగధాం భాను

నంగునూరు, నవంబరు 9(తెలంగాణ పత్రిక):

ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే అసలైన మానవత్వం. కష్టాల్లో ఉన్న ఓ చిన్నారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించి మానవతా విలువలను చాటుకున్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రంగధాం భాను. తన మిత్రుల సహకారంతో రూ.7 వేల ఆర్థిక సాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. వివరాల్లోకి వెళితే.. కాకినాడకు చెందిన ఎనిమిదేళ్ల బాలుడికి కొండపాకలోని సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా గుండె శస్త్రచికిత్స జరిగింది. శస్త్రచికిత్స అనంతరం బాలుడి కుటుంబ సభ్యులు ఆశ్రయం కోసం సిద్ధిపేటలోని కృష్ణారెడ్డి లాడ్జికి చేరుకున్నారు. వారి ఆర్థిక పరిస్థితిని



గమనించిన లాడ్జి నిర్వాహకులు మానవతా దృక్పథంతో ఉచితంగా గది కేటాయించారు. అయితే, బాలుడి కుటుంబానికి కనీస అవసరాలు తీర్చుకునేందుకు కూడా డబ్బులు లేని పరిస్థితిని రంగధాం భాను గుర్తించారు. వెంటనే తన మిత్రుల సహకారం కోరుతూ సందేశం పంపించారు. దీనికి స్పందించిన మిత్రులు తమవంతు సహాయం అందించేందుకు ముందుకొచ్చారు. అందరి సహకారంతో మొత్తం రూ.7 వేల నగదు సమకూరింది. సేకరించిన మొత్తాన్ని రంగధాం భాను బాలుడి తల్లిదండ్రులకు అందజేశారు. కష్టకాలంలో తమకు ఆర్థిక సహాయం అందించిన భాను, ఆయన మిత్రులకు బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రంగధాం భాను మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి తోడుగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తన పిలుపునకు స్పందించి ఆర్థిక సహాయం అందించిన బంధుమిత్రులందరికీ పాదాభివందనాలతో కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఎవరికైనా రక్తం అవసరమైనా, ఆర్థిక సహాయం కావాలన్నా తమ మిత్రబృందం తరఫున చేతనైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అందించిన ఈ చిన్న ఆర్థిక సాయం.. వారి కష్టకాలంలో కొండంత ధైర్యాన్ని నింపింది. డబ్బు విలువ కంటే మానవత్వం విలువ గొప్పదని ఈ సంఘటన మరోసారి చాటిచెప్పింది.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి!

-నంగునూరులో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు
-కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి సంబురాలు..

నంగునూరు, నవంబరు 9 (తెలంగాణ పత్రిక):

ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూ తెలంగాణ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని టీపీసీసీ కార్యదర్శి, నంగునూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి కొనియాడారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దేవులపల్లి యాదగిరి కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. బాణ



సంచా కాల్చి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. గత పాలనలో అప్పులు, అవినీతితో ఆర్థికంగా దెబ్బతిన్న తెలంగాణ రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థవంతంగా కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తూనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్ధన్నపేట సర్పంచ్ సంగు పురేందర్, నాగరాజుపల్లి సర్పంచ్ ముక్కెర లింగం యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అచ్చిన సత్తయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గంగుల రవి, అనరాజు నాగరాజు, చెలికాని యాదగిరి, బాగు శ్రీకాంత్ యాదవ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ఆడెపు లావణ్య, గౌరబోయిన సంపత్, ఖానాపూర్ ఉపసర్పంచ్ గణపురం రమేశ్, గాండ్ల రమేశ్, భాస్వరాజు రాములు, తుపాకుల శ్రీనివాస్, దాసరి కిషన్, మహేందర్ రెడ్డి, ఆరెపల్లి సురేశ్, బోడిగే శ్రీనివాస్ గౌడ్, ప్రసాద్, నవీన్, లక్ష్మణ్, దేవేందర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆప్తాల్మిక్ అసిస్టెంట్ల నియామకానికి నోటిఫికేషన్

-రంగారెడ్డి జిల్లాలో ఐదు తాత్కాలిక పోస్టులు.. అర్హుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం
-50 రోజుల పని కాలం.. రోజుకు రూ.1,000 పారితోషకం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 9, (తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లాలోని పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఐదుగురు ఆప్తాల్మిక్ అసిస్టెంట్లను తాత్కాలిక ప్రాతిపదికన నియమించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టింది. ఈ మేరకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించేం దుకు ఈ నియామకాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు 50 రోజుల పాటు విధులు నిర్వహించాల్సి ఉంటుందని, వారికి రోజుకు రూ.1,000 చొప్పున పారితోషకం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.ఆప్తాల్మిక్ అసిస్టెంట్ కోర్సులో అర్హత కలిగి, జిల్లాలోని ఏ ప్రాంతంలోనైనా విధులు సిద్ధంగా ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తుతో పాటు తమ బయోడేటా, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ కోర్సుకు సంబంధించిన విద్యార్హత ధ్రువపత్రాలను జతచేయా లని తెలిపారు.

నవంబర్ 10, 11 తేదీల్లో దరఖాస్తుల స్వీకరణ

ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు 2026 నవంబర్ 10 నుంచి 11వ తేదీ వరకు తమ దరఖాస్తులను సమర్పించాలి. దరఖాస్తులను జిల్లా వైద్య ఆరోగ్యశా ఖ కార్యాలయం, ప్లాట్ నంబర్ 294, శివరాంపల్లి, రంగారెడ్డి జిల్లా చిరునామాలో అందజేయాలని అధి కారులు సూచించారు. విద్యార్థుల కంటి ఆరోగ్య పరి రక్షణ కోసం చేపడుతున్న ఈ కార్యక్రమంలో భాగ స్వాములు కావాలనుకునే అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ కోరారు.

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటే లక్ష్యంగా రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కృషి చేయాలి

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 9:(తెలంగాణ పత్రిక):-

జిల్లాల ఏర్పాటుకు అన్ని అర్హతలు అవకాశాలు ఉన్న మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయడమే ఏకైక లక్ష్యంగా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని సామాజికవేత్త జాడి రాజు, ఎంసిపిఐ రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు తమ్మడబోయిన అర్జున్ లు అన్నారు. సోమవారం మిర్యాలగూడలోని జ్యోతిరావు పూలే భవనంలో జరిగిన మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో జిల్లా ఏర్పాటుకు అన్ని అర్హతలు అవకాశాలు మిర్యాలగూడకు ఉన్నప్పటికీ రాజకీయ దురుద్దేశంతో చిన్న నియోజకవర్గాలను జిల్లాగా చేశారని మిర్యాలగూడ జిల్లా చేసే విషయంలో వివక్ష చూపించారని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మరో కొత్త జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుండడంతో



ప్రత్యేక జిల్లా ఏర్పాటు కోసం సంవత్సరాల తరబడి ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు, ఆందోళనలు రిలే నిరాహార దీక్షలు చేసిన మిర్యాలగూడ ను విస్మరించడం సరైంది కాదన్నారు. జిల్లా ఏర్పాటు సమయంలో మిర్యాలగూడ జిల్లా కావలసి ఉన్నప్పటికీ రాజకీయ దురుద్దేశంతో పక్కన పెట్టారని ప్రస్తుతం 34వ జిల్లాగా మిర్యాలగూడను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కొత్తగా జయపాల్ రెడ్డి జిల్లాను ఏర్పాటు చేస్తున్నట్లు ఊహగానాలు వస్తున్నందున వాటికంటే ముందు ఎంతో కాలంగా ప్రజల నుంచి వస్తున్న డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి రెడ్డి ఎన్నికల సమయంలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీల మేనిఫెస్టోలో మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు మొదటి అంశంగా ఉన్నదని జిల్లా ఏర్పాట్లుకు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని కోరారు. అదే విధంగా మిర్యాలగూడ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్సీలు ఎంసీ కోటిరెడ్డి, కేతావత్ శంకర్ నాయక్ లు జిల్లా ఏర్పాటుపై స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు అడ్వకేట్ సత్యనారాయణ, రాపోలు పరమేష్, దాసరాజు జయరాజు, మాలోతు దశరథ నాయక్, ఈశ్వర చారి, అంజి బాబు, భాస్కర్, సైదులు, రాజు, వెంకట నర్సయ్య, శంకర్, అంజయ్య, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు ఇవ్వాలి...ఆర్డీవో కు వినతి

6వ వార్డు పేదలకు అన్యాయం బీఆర్ఎస్ నాయకులు సాధినేని శ్రీనివాసరావు

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 09:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణం 6వ వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన నిరుపేదలకు గత శుక్రవారం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీలో ఇండ్లు కేటాయించలేదని, వెంటనే అర్హులందరికీ పట్టాలు అందించాలని కోరుతూ సోమవారం బీఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు సాధినేని శ్రీనివాసరావు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో రమణారెడ్డి కి వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి, అత్యంత పారదర్శకంగా, వివిధ శాఖల అధికారుల సమక్షంలో డ్రా పద్ధతి ద్వారా అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా గత సంవత్సరం మళ్లీ ఫీల్డ్ ఎంక్వైరీ నిర్వహించి వీరినే



అర్హులుగా గుర్తించిందని, అయినప్పటికీ శుక్రవారం నిర్వహించిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో ప్రస్తుత ప్రజాప్రతినిధుల కక్షపూరిత చర్యలతో అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించకుండా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేద లబ్ధిదారులందరికీ త్వరితగతిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను అందజేయాలని కోరారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

-జిల్లా కలెక్టర్‌ను కోరిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల, నవంబర్ 9 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను తన ఛాంబర్‌లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వానాకాలం వరి పంట కోత దశకు చేరుకుందని జగిత్యాల నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే వరి కోతలు ప్రారంభమయ్యాయని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించే క్రమంలో మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోకుండ ఉండేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రా లను త్వరితగతిన ప్రారంభించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు సంబంధిత అధికారులతో మాట్లాడి వరి ధాన్యం కొనుగోలు కేంద్రా లను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

చందనోత్సవం - మహాసంప్రోక్షణ గోడపత్రులను ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన

-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
-వికలాంగుల భక్తుల సౌకర్యార్థం ఎలక్ట్రికల్ వాహనం ప్రారంభం



జగిత్యాల, నవంబర్ (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో చందనోత్సవం మహా సంప్రోక్షణను పురస్కరించుకొని చొప్పదండి ఎమ్మెల్యే డా: మేడిపల్లి సత్యం స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి చందనోత్సవానికి సంబంధించిన గోడ పత్రులు ఆహ్వాన పత్రికలను కరపత్రలను ఆవిష్కరించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం ముఖ్యంగా దివ్యాంగ భక్తులకు ఆలయ ప్రాంగణంలో రాకపోకలకు ఇబ్బందులు కలగకు ండ ఎలక్ట్రికల్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ వాహనం కొనుగో లుకు దేవస్థానం తరఫున 3 లక్షలు దాతలైన మారుతి ఎస్.ఆర్ డైరీ కరీంనగర్ వారి తరఫున రూ.2 లక్షలు మొత్తం రూ.5 లక్షలు వెచ్చించడం జరిగిందని తెలిపారు. అనంతరం హుస్నాబాద్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి చందనోత్సవానికి హాజ రుకావాల్సిందిగా ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి అంజనా రెడ్డి గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి దేవస్థాన స్థానాచార్యులు కపిందర్ ఆలయ సూపరింటెం డెంట్ అనిల్ కుమార్ రాజనర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

పెద్దవంగర,నవంబర్ 9(తెలంగాణపత్రిక):ప్రతినిధి ఎరుకల సమ్మయ్య గౌడ్



తొర్రూర్‌కు చెందిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఘటన పెద్దవంగర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. తొర్రూర్ గ్రామానికి చెందిన శివరాత్రి నాగవద్దిరాజు (43) హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ నివాసం ఉంటున్నారు. దీపావళి పండుగ సందర్భంగా హైదరాబాద్ నుంచి తొర్రూర్‌కు తన ద్విచక్రవాహనంపై వస్తుండగా వడ్డెకొత్తపల్లి గ్రామ శివారులోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో ప్రమాదానికి గురయ్యారు.ముందుగా వెళ్తున్న గుర్తుతెలియని వాహనాన్ని నాగవద్దిరాజు ప్రయాణిస్తున్న బైక్ ఢీకొనడంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్‌లో మహబూబాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందారు. మృతుడి భార్య శివరాత్రి హైమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దవంగర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్ఐ ప్రమోద్‌కుమార్ వివరాలు వెల్లడించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

ప్రజావాణికి ఏడు వినతులు

-ఇందిరమ్మ ఇళ్ల కోసం మూడు..
-రెవెన్యూ సమస్యలపై నాలుగు దరఖాస్తులు
-పజల నుంచి సమస్యలు స్వీకరించిన తహసీల్దార్ ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్



నంగునూరు, నవంబరు 9(తెలంగాణ పత్రిక):

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణికి ప్రజల నుంచి ఏడు దరఖాస్తులు అందాయి. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అధికారులను ఆశ్రయించారు. ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ సమస్యలకు సంబంధించి వినతిపత్రాలు సమర్పించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను అధికారులకు వివరించారు. మొత్తం ఏడు దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి మూడు దరఖాస్తులు వచ్చాయి. ఇళ్ల మంజూరు, సంబంధిత సమస్యలపై ప్రజలు వినతులు సమర్పించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి మరో నాలుగు దరఖాస్తులు అందాయి. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బాధితులు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను అధికారులు పరిశీలించారు. వాటిని సంబంధిత శాఖలకు బదిలీ చేశారు. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, సమస్యల స్వభావాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా నేరుగా అధికారులకు విన్నవించుకునేందుకు ప్రజావాణి మంచి వేదికగా ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు బాధ్యతగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.

హెచ్ఐవి రహిత సమాజాన్ని నిర్మించాలి



కామారెడ్డి, నవంబర్ 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రతి ఒక్కరూ భాగస్వాములై హెచ్ఐవి రహిత సమాజాన్ని నిర్మించాలని వై ఆర్ జి కేర్ ఉమ్మడి జిల్లా రిసోర్స్ పర్సన్ గర్దాసు సుధాకర్ తెలిపారు. సోమవారం భిక్కనూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై ఆర్ జి కేర్ స్వచ్ఛంద సంస్థ తరఫున లింకు వర్కర్ స్కీం ప్రాజెక్టును నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో హెచ్ఐవి, సుఖ వ్యాధులు, టిబి పై అవగాహన కల్పిస్తూ, వ్యాధిగ్రస్తులకు సేవలు అందిస్తున్నామని అన్నారు. హై రిస్క్ సముదాయాన్ని గుర్తించి, అవగాహన కల్పిస్తూ నివారణ జాగ్రత్తలను వివరిస్తున్నామన్నారు. ఆయా వ్యాధుల పరీక్షలు, ఆరోగ్య సేవల కోసం ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిని హెమామీ, లింకు వర్కర్ సుకన్య, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ప్రజల నుంచి 45 ఫిర్యాదులు స్వీకరించిన అదనపు కలెక్టర్ విక్టర్

కామారెడ్డి, నవంబర్ 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమ ంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ ప్రజల నుంచి 45 ఫిర్యా దులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలనే ఆశతో ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని, అధికారులు వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరిత గతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారానికి తీసుకున్న చర్యల వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు పారద ర్శకంగా, జాప్యం లేకుండా అందించేందుకు అధికారులు బాధ్యతా యుతంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ ను జిల్లాగా ప్రకటించాలి ఆర్డీవో కు వినతి పత్రం అందజేత



మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 9:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గాన్ని జిల్లాగా ప్రకటించాలని కోరుతూ ఆర్డిఓ రమణా రెడ్డి కి మరియు మిర్యాలగూడ పట్టణ మున్సిపల్ చైర్మన్ మరియు డిసిసి జిల్లా జనరల్ సెక్రెటరీ చిలుకూరు బాలకృష్ణ కి వినతి పత్రం సమీర్పించడం జరిగినది. అనేక పరిశ్రమలు మరియు సిమెంట్ కర్మాగారాలు మరియు సహజ సంపద సహజ వనరులు మరియు అనేక రైస్ మిల్లులు సాగర ఎడమ కాలువకు అతి దగ్గరలో ఉన్న ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించకుండా గత పాలకులు మిర్యాలగూడ నియోజకవర్గాన్ని జిల్లా చేయకుండా మోసం చేయడం జరిగింది. సూర్యాపేట ను జిల్లాగా చేయడం జరిగింది. కావున ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది. జిల్లా వస్తే మెడికల్ కళాశాల ఇంజనీరింగ్ కళాశాల మరియు బీఫార్మసీ ఎం ఫార్మసీ డి ఫార్మసీ అనేక కాలేజీలు రావడం జరుగుతుంది కాబట్టి తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనముల రేవంత్ రెడ్డి మిర్యాలగూడ నియోజకవర్గాన్ని జిల్లాగా ప్రకటించగలరని కోరుతున్నాం. ఈ కార్యక్రమం జిల్లా సాధన సమితి కన్వీనర్ సయ్యద్ ఫరూక్ ఎఐఎంఐఎం జిల్లా కార్యదర్శి మరియు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజు బీసీ జేఏసీ టౌన్ కన్వీనర్ మరియు జిల్లా సాధన సమితి కన్వీనర్ వజ్రగిరి అంజయ్య వై హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షులు రజక ఎర్రబల్లి దుర్గయ్య రజక బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, కిషన్ నాయక్ ఎస్టి నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగినది.

బూర్గంపాడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్

-వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలి
-రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి.
-గైనకాలజిస్ట్ ప్రతిరోజూ అందుబాటులో ఉండాలి.
-ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 9

జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం బూర్గంపాడు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది హాజరు, అందిస్తున్న వైద్య సేవలు, మందుల లభ్యత, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, ఈ విషయంపై మెడికల్ అధికారిని ప్రశ్నించారు. గైనకాలజిస్ట్ రోజు విడిచి రోజు విధులకు హాజరవుతున్నారని మెడికల్ అధికారి తెలపడంతో, కలెక్టర్ వెంటనే డీసీహెచ్ఎస్‌కు ఫోన్ చేసి గైనకాలజిస్ట్ ప్రతిరోజూ ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణులు, మహిళా రోగులకు వైద్య సేవలందించ డంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. అనంతరం రక్త పరీక్షల కేంద్రాన్ని సందర్శించి, ప్రతిరోజూ నిర్వహిస్తున్న పరీక్షల సంఖ్య, అందుబాటులో ఉన్న పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి జాప్యం లేకుండా తక్షణమే వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం వైద్య సిబ్బంది బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి గౌరవప్రదంగా సేవలందించాలని, రోగుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చికిత్స అందించాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన మందులు, వైద్య పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధతో వైద్య సేవలు అందించాలని, అవసరమైన సందర్భాల్లో మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రులకు తరలించడంలో ఎలాంటి జాప్యం చేయరాదని స్పష్టం చేశారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించి పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండేలా నిరంతరం పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో ఎక్కడా చెత్తాచెదారం పేరుకుపోకుండా చూడాలని, వార్డులు, మరుగుదొడ్లు, రోగులు వేచి ఉండే ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో విద్యుత్ మీటర్ వద్ద వైర్లు బయటకు వచ్చి ఉండటాన్ని గమనించిన కలెక్టర్, విద్యుత్ శాఖ అధికారులకు వెంటనే సమాచారం అందించి వాటిని సరిచేయాలని, రోగులు, సిబ్బందికి ఎలాంటి ప్రమాదం జరగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇన్‌పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులకు అందిస్తున్న ఆహార పదార్థాల తయారీ కేంద్రాన్ని (కిచెన్) పరిశీలించారు. వంట మనిషితో మాట్లాడి రోగులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, ఆహార పదార్థాల తయారీలో పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మందుల లభ్యత, ఇతర సమస్యలపై వైద్యాధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటూ రోగులకు నిరంతరం వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వస్తున్న అవుట్ పేషెంట్లు, ఇన్‌పేషెంట్ల సంఖ్యపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఇన్‌పేషెంట్ వార్డులో 15 మంది రోగులు చికిత్స పొందుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల్లో కార్మికుల సంఖ్య తక్కువగా ఉండటాన్ని గమనించిన కలెక్టర్, ఇదే విధంగా పనులు కొనసాగితే భవన నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందని కాంట్రాక్టర్‌ను ప్రశ్నించారు. తగినంత మంది కార్మికులను ఏర్పాటు చేసి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి భవన నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి, వైద్యులు, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరిలో ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్లలో దీపావళి పండుగ సంబరాలు

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 9.

కోటగిరి మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుని పాల పోశెట్టి ఇంట్లో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ తో పాటు ఎంపీడీవో విష్ణు మా ఇందిరమ్మ దీపావళి పండగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా పాల్గొని సంబరాలను ఘనంగా నిర్వహించారు. లబ్ధిదారునికి స్వీట్లను పంచిపెట్టి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ బర్ల మధుకర్ మాట్లాడుతూ..... ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో దీపావళి పండుగ సంబరాలు అంబరాన్నంటాయి అని అన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొన్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఎంతో ఆనందాన్ని కలిగించాయన్నారు. కొత్త ఇంటిలో దీపాలు వెలిగిస్తూ, కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు కాలుస్తూ దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.



సొంతింటిలో తొలి దీపావళి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని లబ్ధిదారుడు పాల పోశెట్టి ఆనందం వ్యక్తం చేశారు. తమ సొంతింటి కలను సాకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఇందిరమ్మ లబ్ధిదారుడు పాల పోశెట్టి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ వార్డు మెంబర్ కన్నం శ్రీనివాస్ సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అధికారు లు ....ఎంపీడీవో విష్ణు గ్రామ పంచాయతీ కార్యదర్శి సందీప్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎన్ఐ కలిగిన పత్రికల్లో పనిచేసే విలేకరులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

-జర్నలిస్టు సంఘాలు సంఘటితంగా వర్కింగ్ జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి చేయాలి.
-వర్కింగ్ జర్నలిస్ట్ కొమ్మనబోయిన యాకయ్య.
-రోడ్డు ప్రమాదానికి గురైన మన ప్రగతి రిపోర్టర్ రాయిశెట్టి ఉపేందర్ కు వర్కింగ్ జర్నలిస్టుల పరామర్శ.

పాలకుర్తితౌరూర్తెలంగాణపత్రికప్రతినిధి పున్నం సారయ్య:

అక్రిడిటేషన్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ ప్రభుత్వ గుర్తింపు కలిగిన పత్రికల్లో పనిచేసే రిపోర్టర్లను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని.. జర్నలిస్టు సంఘాలు కూడా సభ్యత్వం కోసమే సంఘంలో చేర్చుకోవడం కాకుండా ఉచిత వైద్యం ఉచిత విద్య అన్ని ప్రైవేటు ఆసుపత్రులు అన్ని ప్రైవేటు స్కూళ్లలో అందించే విధంగా సంఘటితంగా కృషి చేయాలని సీనియర్ వర్కింగ్ జర్నలిస్ట్ కొమ్మనబోయిన యాకయ్య, మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా నాయకులు వెల్తూరి పూర్ణ రామ్ చందర్ లు కోరారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో వైద్యం చేయించుకుని ఇంటికి వచ్చిన మన ప్రగతి రిపోర్టర్ రాయిశెట్టి ఉపేందర్ ను తౌర్రూరు పట్టణ కేంద్రంలోని అతని స్వగృహంలో సోమవారం వర్కింగ్ జర్నలిస్టులు ప్రమార్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు కలిగిన పత్రికల్లో పనిచేసే రిపోర్టర్లకు అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల్లో రిపోర్టర్గా పనిచేసే వ్యక్తితో పాటు అతని కుటుంబ సభ్యులందరికీ అన్ని రకాల ఉచిత వైద్యం అందించాలని.. అంతేకాకుండా రిపోర్టర్గా పనిచేసే ప్రతి విలేకరి పిల్లలకు అన్ని ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యా సౌకర్యం కల్పించే విధంగా జర్నలిస్టు సంఘాలు సంఘటితంగా కృషి చేయాలని అన్నారు. జర్నలిస్టు సంఘం సభ్యత్వం కోసం అవసరంలేని అక్రిడేషన్ కార్డు వైద్యం విద్య ల కోసం అక్రిడేషన్ కార్డు ప్రామాణికం చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. జర్నలిస్ట్ సంఘాలు అన్ని సంఘటితమై ఇలాంటి హక్కులను సాధించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ పరామర్శలో జర్న లిస్ట్ మహంకాళి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



రైతుల చెంతకే వెళ్లి సమస్యలు తెలుసుకున్న ఎలుగంటి మధుసూదన్ రెడ్డి!

-మహిళా రైతుతో బస్సులోనే ముఖాముఖి..
ప్రత్యామ్నాయ పంటల సాగుతో అధిక ఆదాయం పొందాలని సూచన
-కొడంగల్ మెగా రైతు మేళా -- 2026కు షాబాద్ మండలం నుంచి భారీగా తరలివెళ్లిన రైతులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 9, (తెలంగాణ పత్రిక)

రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, ఆధునిక సాగు విధానాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా కొడంగల్‌లో నిర్వహిస్తున్న మెగా రైతు మేళా -- అగ్రో ఇండస్ట్రియల్ ఎక్స్‌పో 2026కు రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలం నుంచి రైతులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా రైతులతో బయలుదేరిన బస్సులకు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన స్వయంగా రైతులతో కలిసి బస్సులో ప్రయాణిస్తూ వారి సమస్యలు, వ్యవసాయ పరిస్థితులపై ఆరా తీశారు.

మహిళా రైతుతో ప్రత్యేకంగా ముచ్చటించిన మధుసూదన్ రెడ్డి

బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో ఓ మహిళా రైతు పక్కన కూర్చున్న మధుసూదన్ రెడ్డి ఆమెతో ఆప్యాయంగా మాట్లాడి వ్యవసాయంలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలు ఎలా ఉన్నాయి? దిగుబడి ఆశించిన స్థాయిలో వస్తుందా? పెట్టుబడి ఖర్చులు ఎంతవుతున్నాయి? తదుపరి ఏ పంటలు సాగు



చేయాలనే ఆలోచనలో ఉన్నారు? అంటూ వివరాలు తెలుసుకున్నారు. మహిళా రైతు తన వ్యవసాయ అనుభవాలను, సాగులో ఎదుర్కొంటున్న కష్టాలను వివరించగా, ఆయన ప్రత్యామ్నాయ పంటల సాగుపై పలు సూచనలు చేశారు. ప్రతి సీజన్‌లో ఒకే పంటపై ఆధారపడకుండా పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టాలని, నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని వివరించారు. వరి సాగులో అధిక నీటి వినియోగం, పెట్టుబడి ఖర్చులను దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు కూడా దృష్టి సారించాలని సూచించారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను ఎంపిక చేసుకొని, వ్యవసాయ అధికారుల సలహాలతో సాగు చేపడితే పెట్టుబడి ఖర్చులను నియంత్రించడంతో పాటు మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు.

రైతుల కష్టాలు తెలుసుకుంటూ.. వ్యవసాయ అభివృద్ధిపై అవగాహన



రైతుల మధ్యే ప్రయాణిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం, మహిళా రైతులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవడం ద్వారా వ్యవసాయ రంగంలో క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులపై మధుసూదన్ రెడ్డి ఆరా తీశారు. మెగా రైతు మేళాలో ఆధునిక వ్యవసాయ యంత్రాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రత్యామ్నాయ పంటల సాగు విధానాలను పరిశీలించి రైతులు అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. రైతులకు ఉపయోగపడే ఆధునిక సాగు పద్ధతులను తెలుసుకొని వాటిని తమ వ్యవసాయంలో అనుసరించడం ద్వారా మెరుగైన దిగుబడులు, ఆదాయం సాధించే దిశగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావాలి చంద్రశేఖర్, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటారెడ్డి, వ్యవసాయ అధికారి విజయచంద్ర, సంబంధిత క్లస్టర్ల ఏఈఓలు, సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, స్వరూప, మహేందర్ గౌడ్, శాంతమ్మ యాదయ్య, సందీప్, స్థానిక నాయకులు, మహిళా రైతులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కోలా సోమయ్యకు బీఆర్ఎస్ నాయకుల నివాళి



పెద్దవంగర, నవంబర్ 9: తెలంగాణ పత్రిక ప్రతినిధి ఎరుకల సమ్మయ్య గౌడ్

నెల్లికుదురు మండలం బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన కోలా సోమయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పెద్దవంగర మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్దవంగర మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న గారి వియ్యంకుడైన కోలా సోమయ్య మృతిపట్ల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, తొర్రూరు డెయిరీ చైర్మన్ రాసాల సమ్మయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు సల్దండి సుధాకర్, సర్పంచులు కుందూరు వెంకన్న, దంతాలపల్లి పరశురాములు, మాజీ ఎంపీటీసీ సుదగని రామ్మూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షుడు తండాల శోభన్, పసునూరి సోమిరెడ్డి, వార్డు సభ్యులు మైలపాక యాకాబిక్షం, మండల యువజన నాయకులు కూతురు అనుదీప్, ఒల్లాల బిక్షపతి, మెడ నరసింహ, కనుకుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరులో నిర్లక్ష్యంపై విద్యాశాఖ కొరడా!

తక్కువ హాజరు నమోదైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు..
మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని డీఈఓ ఆదేశం

నంగునూరు, నవంబరు 9 (తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని వందకు వంద శాతం పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టినప్పటికీ, కొన్ని మండలాలు, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు ఆశించిన స్థాయిలో లేకపోవడంపై జిల్లా విద్యాశాఖ సీరియస్ అయింది. తక్కువ హాజరు నమోదైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, సీఆర్పీలకు వివరణ కోరుతూ సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. నవంబర్ 2 నుంచి 7వ తేదీ వరకు నమోదైన విద్యార్థుల హాజరు వివరాలను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి పలు పాఠశాలల్లో హాజరు శాతం ఆందోళనకరంగా ఉన్నట్లు గుర్తించారు. ముఖ్యంగా హుస్నాబాద్ మండలంలో మొత్తం విద్యార్థుల హాజరు 79.89 శాతంగా నమోదైంది. జడ్పీహెచ్ఎస్ హుస్నాబాద్‌లో 78.27 శాతం, జీహెచ్ఎస్ యూఎం నాసర్‌పురాలో 74.25 శాతం హాజరు నమోదైంది. జిల్లాలోని పలు మండలాలకు



చెందిన 25 పాఠశాలల్లో తక్కువ హాజరు నమోదైనట్లు అనుబంధ జాబితాలో పేర్కొన్నారు. వాటిలో చేర్యాల మండలం ఎంపీపీఎస్ ఉర్దూ చేర్యాలలో అత్యల్పంగా 57.41 శాతం, సిద్దిపేట పట్టణంలోని ఎంపీపీఎస్ దమ్మన్నగారి గూడెంలో 56.41 శాతం హాజరు నమోదవడం గమనార్హం. అదేవిధంగా ఎంపీపీఎస్ రామచంద్ర నగర్‌లో 58.33 శాతం, ఎంపీపీఎస్ షెర్పురాలో 64.63 శాతం, ఎంపీపీఎస్ రంగసాగర్‌పల్లిలో 65.63 శాతం హాజరు నమోదైంది. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు మూడు రోజుల్లోగా తమ పరిధిలో విద్యార్థుల హాజరు తక్కువగా ఉండటానికి గల కారణాలను వివరిస్తూ వ్యక్తిగత నివేదికలు సమర్పించాలని డీఈఓ ఆదేశించారు. తరచూ గైర్హాజరవుతున్న విద్యార్థులను గుర్తించడం, వారి తల్లిదండ్రులను సంప్రదించడం, పాఠశాలలను క్షేత్రస్థాయిలో సందర్శించడం, హాజరు నమోదులో ఎలాంటి తప్పులు జరగకుండా పర్యవేక్షించడం వంటి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. మండల విద్యాశాఖ అధికారులు సంబంధిత కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఐఎస్సీ, సీఆర్పీల నుంచి నివేదికలు సేకరించి మండల స్థాయి సమగ్ర నివేదికను సమర్పించాలని సూచించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పాఠశాలల వారీగా పర్యవేక్షణ నివేదికలు అందజేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు పెంపులో నిర్లక్ష్యం వహించినా, తప్పుడు హాజరు నమోదు చేసినా, సంతృప్తికరమైన వివరణ సమర్పించకపోయినా సంబంధిత అధికారులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని డీఈఓ హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెంపు కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, సమాజం సమష్టిగా తీసుకోవాల్సిన బాధ్యతగా మారింది. ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చేలా చర్యలు చేపట్టి విద్యా ప్రమాణాలను మెరుగుపరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బొంగారాల వెంకన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

-ఎర్రజెండా నీడలో ప్రజా ఉద్యమాలను నిర్మించాలి
-ఉట్లపల్లి వర్ధంతి సభలో సీపీఎం మండల కార్యదర్శి రవినాయక్

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 9:(తెలంగాణ పత్రిక):-

బొంగారాల వెంకన్న ఆశయాలను ప్రజా పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు ఎర్రజెండా నీడలో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రవినాయక్ పిలుపునిచ్చారు. ఉట్లపల్లి గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు బొంగారాల వెంకన్న రెండవ వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బొంగారాల వెంకన్న తన జీవితాన్ని ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పేదలు, కార్మికులు, కర్షకులు, అణగారిన వర్గాల హక్కుల కోసం అంకి



తం చేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. నేటి పరిస్థితుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, పేదల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. బొంగారాల వెంకన్న ఆశయ సాధనే లక్ష్యంగా యువత, ప్రజలు వామపక్ష ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని, ఎర్రజెండా నాయకత్వంలో ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కన్నెకంటి రామకృష్ణ, నాగ్ హుస్సేన్, అమర్, ప్రవీణ్, హరి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నిరుపేదల సొంతింటి కల నెరవేర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-ప్రభుత్వ ఫలహారు షబ్బీర్ అలీ

కామారెడ్డి ,నవంబర్ 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నిలువ నీడలేని నిరుపేదలకు ఎండు నిర్మిస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చామని ఈ మేరకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులందరికీ గృహాలు మంజూరు చేస్తూ నిర్మిస్తున్నామని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పేర్కొన్నారు. షబ్బీర్ అలీ ఇందిరమ్మ ఇల్లు దీపావళి కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం కామారెడ్డి నియోజకవర్గం లోని గర్గుల్ ,తిమ్మక్కపల్లి, దోమకొండ, ఛిక్కనూర్, గ్రామాలలో ని ఇండ్లు నిర్మించుకున్న ఇందిరమ్మ లబ్ధిదారులతో వాళ్ళ ఇంట్లో దీపావళి పండుగను



ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో లబ్ధిదారులకు దీపంతులు నూనెతో పాటు పటాకాలను పంపిణీ చేశారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ పథకం ఇంటి మంజూరు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ చెప్పింది చేయడమే కాంగ్రెస్ నైజం అని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖనే మాయమైపోయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లప్పుడు నిరుపేదల పక్షాన ఉంటూ వారి సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని ఆయన వివరించారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మద్ది చంద్రకాంత్, పిసిసి కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమాల్ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ స్థానిక సర్పంచ్ ఐరన్ నరసయ్య పాలకవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

హార్వెస్టర్ లీజ్ పేరుతో కిడ్నాప్

-నలుగురి అరెస్ట్
-పోలీసులను అభినందించిన ఎస్పి



కామారెడ్డి , నవంబర్ 9, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హార్వెస్టర్ మిషన్లు లీజుకు ఇస్తామని నమ్మించి వ్యక్తిని కిడ్నాప్ చేసి రూ. 10 లక్షలు డిమాండ్ చేసిన నలుగురు నిందితులను దోమకొండ పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. కోనాపూర్ గ్రామానికి చెందిన చిందం మహేష్ (32) వరి కోత హార్వెస్టర్ మిషన్లను లీజుకు తీసుకొని నడుపుతూ జీవనోపాధి పొందుతున్నాడు. నిందితులైన నిట్టూ నర్సింగరావు, ఎరుగు నగేష్, చిందం శ్రీకాంత్ గతంలో జైలులో ఉన్న సమయంలో ఒకరికొకరు పరిచయమయ్యారు. జైలు నుంచి విడుదలైన తర్వాత సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో డబ్బున్న వ్యక్తిని కిడ్నాప్ చేసి బెదిరించి డబ్బులు వసూలు చేయాలని పథకం వేశారు. చిందం శ్రీకాంత్‌కు పరిచయమున్న మహేష్ దగ్గర డబ్బు ఉంటుందని, అమాయకుడని, పిరికివాడని తెలుసుకొని అతడినే లక్ష్యంగా ఎంచుకున్నారు. ఇందులో భాగంగా నిట్టూ నర్సింగరావు కరుణాకర్ రెడ్డి అనే నకిలీ పేరుతో, దొరికిన సిమ్ కార్డు ఉపయోగించి సుమారు నెల రోజుల పాటు మహేష్‌తో మాట్లాడి హార్వెస్టర్ మిషన్లు లీజుకు ఇస్తామని నమ్మించాడు. మరోవైపు నిందితులు ముందుగానే బాధితుడి ఇంటి పరిసరాలు, రాకపోకల మార్గాలను పరిశీలించి తెల్లరంగు మారుతి ఎర్టిగా కారును అద్దెకు తీసుకున్నారు. ఈ పథకంలో ఎరుగు నగేష్, నిట్టూ నర్సింగరావు, తెడ్డూ సురేష్ ప్రత్యక్షంగా పాల్గొనగా, చిందం శ్రీకాంత్ గ్రామంలోనే ఉండి బాధితుడి బంధువుల గురించి తెలుసుకోవడం ప్రారంభించాడు. గత నెల 22న రాత్రి నిందితులు కార్లో కోనాపూర్ గ్రామానికి చేరుకొని హార్వెస్టర్ మిషన్లను చూపిస్తామని చెప్పి మహేష్ నమ్మించి కారులో ఎక్కించుకొని కిడ్నాప్ చేశారు కొంత దూరం వెళ్లిన తర్వాత అతని ముఖానికి మున్ని టోపీని మాస్కులా వేసి ఏమి కనిపించకుండా చేసి కాళ్లతో తన్నుతూ చేతులతో కొడుతూ 10 లక్షలు ఇవ్వాలని లేదంటే చంపేస్తామని బెదిరించారు. అనంతరం బాధ్యతలు వద్ద గల వైజి సెల్ఫోన్ పర్స్ లోని 2019 డబ్బులు తెప్పించాలని ఒత్తిడి చేశారు నిందితులు మద్యం సేవించి ఇందల్వాయి వద్ద ఒక దాబా హోటల్ దగ్గర కారు నిలిపి నిద్రలోకి జారుకున్న సమయంలో బాధితుడు వారి చరణం నుంచి తప్పించుకొని ఇందల్వాయి ప్రశ్నలకు చేరుకున్నాడు అక్కడి నుంచి గ్రామస్తులకు సమాచారం అందించి దోమకొండకు వచ్చి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు దీనిపై దోమకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కామారెడ్డి డి.ఎస్.పి మధుసూదన్ పర్యవేక్షణలో బిక్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ దోమకొండ ఎస్సై ప్రభాకర్ తో పాటు సిబ్బందితో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితుడు ఇచ్చిన సమాచారం సీసీటీవీ కెమెరాల పరిశీలన సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించేందుకు చర్యలు వేగవంతం చేశారు ఈ ఘటన అనంతరం నిందితులు తమ నేరాన్ని కప్పిపుచ్చుకునేందుకు గ్రామ సర్పంచి ఉపసర్పంచ్ లకు ఫోన్లు చేసి తాము బీహార్ కు చెందిన వారమని తమ మహిళలతో అసభ్యంగా ప్రవర్తించినందున అతని తీసుకెళ్లి బెదిరించి వదిలిపెట్టామని తప్పుడు సమాచారం ఇచ్చి పోలీసులు గ్రామస్తులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

నకిలీ విత్తనాలపై చర్యలు తీసుకోవాలి

-తహసీల్దార్‌కు రైతుల వినతిపత్రం



తెలంగాణ పత్రిక నవంబర్ 9 కామారెడ్డి ప్రతినిధి:

నకిలీ విత్తనాలు విక్రయించి రైతులను నష్టాలపాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు పైడి విట్టల్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం తాడ్వాయి మండల కేంద్రంలో బాధిత రైతులతో కలిసి తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాడ్వాయి మండల కేంద్రంతో పాటు దేమికలాన్ తదితర గ్రామాల్లో రైతులు రాజ్మా పంట సాగు చేసేందుకు విత్తనాలు విత్తగా అవి సక్రమంగా మొలకెత్తలేదని తెలిపారు. దీంతో రైతులు పెట్టుబడులు కోల్పోయి తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు నష్టాన్ని కలిగించిన విత్తనాల నాణ్యతపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని, విత్తనాల సరఫరా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ, మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించి బాధిత రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు వెంటనే స్పందించకపోతే రైతులతో కలిసి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పైడి సుగుణాకర్ రెడ్డి, మోద్దు నరేష్, సాయిలు, అతువుల్లా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మసీదు వీధిలో రోడ్డు కష్టాలకు స్వస్తి

- 50 లక్షలతో నూతన రహదారి నిర్మాణం.



తెలంగాణ పత్రిక నవంబర్ 09 కరీంనగర్ ప్రతినిధి :

కరీంనగర్ నగరపాలకసంస్థ 54 డివిజన్ అభివృద్ధిలో భాగంగా మసీదు వీధిలో (ఎస్.ఆర్.డి.జి. స్కూల్ నుండి ఓల్డ్ బైపాస్) రూ.50 లక్షల వ్యయంతో నూతన రహదారి నిర్మాణాన్ని పూర్తి చేశారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు సహకారంతో, డివిజన్ అభివృద్ధి ఫండ్ నుండి రోడ్డు నిర్మాణం కోసం నిధులను కేటాయించి పనులను వేగవంతంగా పూర్తి చేశారు.గత కొన్ని రోజులుగా ఈ ప్రాంత ప్రజలు మసీదు వీధిలో రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక కార్పొరేటర్ గొట్టేముక్కుల ఉమా రాణి వెంకటరమణ ఎన్నికల్లో గెలిచిన వెంటనే ఈ ప్రాంతంలోని స్థానిక ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకుని, ప్రాధాన్యతా క్రమంలో మొదటి విడతగానే ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు.దశాబ్దాల నాటి సమస్య తీరడంతో ఆప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆ ప్రాంతంలోని ప్రముఖులు మసీదు కమిటీ సభ్యులు కాలనీవాసులు స్థానిక కార్పొరేటర్ ఉమా వెంకటరమణలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ గొట్టేముక్కుల ఉమా రాణి వెంకటరమణ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి కార్యక్రమాల కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.ఎన్నికల వరకే రాజకీయాలకు పరిమితం కావాలని, డివిజన్ అభివృద్ధి కోసం అందరూ కలిసి వచ్చినప్పుడే సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని, డివిజన్ సమగ్రాభివృద్ధి జరుగుతుందని కార్పొరేటర్ గొట్టే ముక్కుల ఉమా రాణి వెంకటరమణ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

అభివృద్ధికి శ్వాస.. యువతకు ఆశాకిరణం..

విశ్వనగర శిల్పి కల్వకుంట్ల తారక రామారావు..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:



తెలంగాణ నేల సాధించిన చారిత్రాత్మక విజయం ఒక వైపు అయితే, ఆ స్వరాష్ట్ర స్వప్నాన్ని అభివృద్ధి సౌధంగా మలిచిన భవిష్యత్ విజేత కల్వకుంట్ల తారక రామారావు. ఉద్యమ క్షేత్రంలో కదనరంగంలో దూకిన వీరుడిగా, పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత ఆధునిక సాంకేతిక విప్లవానికి రూపశిల్పిగా నిలిచిన అరుదైన దూరదృష్టి కలిగిన నేత మన కేటీఆర్. తొలి తెలంగాణ ప్రభుత్వంలో ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖల మంత్రిగా పదేళ్ల పాటు బాధ్యతలు నిర్వరించిన కేటీఆర్, హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో అత్యున్నత శిఖరాగ్రాన నిలిపారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ప్రపంచ దిగ్గజ సంస్థలైన గూగుల్, ఆపిల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి సంస్థలను హైదరాబాద్‌కు రప్పించి, భాగ్యనగరాన్ని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా మార్చారు. ఆయన ఐటీ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ఐటీ ఎగుమతులు ఊహించని రీతిలో రికార్డు స్థాయికి దూసుకెళ్లాయి. దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇన్క్యుబేటర్ టీ-హబ్ (T-Hub) ను నెలకొల్పి లక్షలాది మంది యువ పారిశ్రామికవేత్తల కలలకు ఊపిరిపోశారు. అంతేకాకుండా, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు దేశంలోనే తొలిసారిగా వీ-హబ్ (V-Hub) వంటి వినూత్న వ్యవస్థను ఆవిష్కరించి సరికొత్త చరిత్ర సృష్టించారు. అభివృద్ధిని కేవలం రాజధాని నగరానికే పరిమితం చేయకుండా టైర్-2, టైర్-3 నగరాలైన వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్ వంటి జిల్లాలకు ఐటీ హబ్‌లను విస్తరించి ప్రాంతీయ అసమానతలకు తెరదించారు. గ్రామీణ ప్రాంతాలకు సైతం డిజిటల్ విప్లవాన్ని తీసుకెళ్లేలా టీ-ఫైబర్ ప్రాజెక్టును తలపెట్టిన ఆయన ఆలోచనా విధానం ఆయన ముందుచూపునకు నిదర్శనం. విశ్వనగరంగా హైదరాబాద్‌కు మౌలిక వసతులు కల్పించడంలో, వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి (SRDP) ద్వారా నగర రూపురేఖలను మార్చడంలో కేటీఆర్ చూపిన కార్యదీక్ష అసాధారణమైనది. సాంకేతిక పరిజ్ఞానాన్ని, అపారమైన కష్టపడే తత్వాన్ని, అమోఘమైన సంభాషణ చతురతను మేళవించి ప్రపంచ వేదికలపై తెలంగాణ పతాకాన్ని ఎగురవేసిన కేటీఆర్.. నవతరం రాజకీయాలకు సరికొత్త దిక్సూచి, ఉద్యోగార్థులకు ఆశాకిరణం, ఆధునిక తెలంగాణ నిర్మాణం

మూడోసారి మహిళా కాంగ్రెస్ పగ్గాలు..

వనితపై అధిష్ఠానం విశ్వాసం

-మహిళా హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు..
పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తా : కాముని వనిత నలినీకాంత్



తెలంగాణ పత్రిక ప్రతినిధి సిరిసిల్ల:

రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కాముని వనిత నలినీకాంత్‌కు మూడోసారి బాధ్యతలు అప్పగించడం విశేషంగా నిలిచింది. ఆమెపై మరోసారి విశ్వాసం ఉంచిన పార్టీ అధిష్ఠానం జిల్లా మహిళా కాంగ్రెస్ బాధ్యతలను అప్పగించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. మహిళా కాంగ్రెస్‌లో తనకు లభించిన ఈ అవకాశాన్ని పదవిగా కాకుండా ప్రజలకు సేవ చేసే బాధ్యతగా భావిస్తున్నానని వనిత నలినీకాంత్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన రాజకీయ ప్రయాణంలో ప్రతి అడుగులోనూ అండగా నిలుస్తూ ప్రోత్సహిస్తున్న వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీను తదితర నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ కుటుంబ సభ్యుల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు.

-మహిళా సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమం, సాధికారత, రైతుల అభ్యున్నతి, పేద ప్రజల సంక్షేమం, యువతకు అవకాశాల కల్పన లక్ష్యంగా ముందుకు సాగుతోందని వనిత పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు మహిళ లకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని తెలిపారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తోందని పేర్కొన్నారు.

-ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను గ్రామగ్రామాన, ప్రతి గడపకు తీసుకెళ్లడంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తగా తన వంతు పాత్ర పోషిస్తానని వనిత తెలిపారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం స్పందిస్తూ వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. మహిళా కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతానని వెల్లడించారు. మూడోసారి తనకు బాధ్యతలు అప్పగించడం పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్న ఆమె, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా మరింత అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. పదవి అనేది హోదా కాదని, ప్రజలకు సేవ చేసే బాధ్యత అని పేర్కొంటూ మహిళల సమస్యల పరిష్కారం, మహిళా సాధికారత, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యాలని కాముని వనిత నలినీకాంత్ స్పష్టం చేశారు.

ప్రజావాణిలోని అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

..28వ వార్డులో మిషన్ భగీరథ పైప్లైన్ ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ మహేందర్ కి వినతి
....ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్

తెలంగాణ పత్రిక నవంబర్ 9 బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి:



ప్రజావాణిలోని అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని,28వ వార్డులో మిషన్ భగీరథ పైప్లైన్ ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ మహేందర్ కి ఎంసిపిఐ యు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అందజేశారు. ఏం సిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 28వ వార్డులోని మిషన్ భగీరథ పైప్ లైన్ ఏర్పాటు చేయాలని ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఎం సిపిఐ యూపార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడు తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎంతో పటిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం కేవలం కాగితాలకే పరిమితం అయిందని గత ప్రజావాణి కార్యక్రమంలో ఆగస్టు 24 నాడు బెల్లంపల్లి పురపాలిక పరిధిలోని 28వ వార్డులో మిషన్ భగీరథ పైపులైను ఇవ్వాలని దరఖాస్తు పెడితే ఇంతవరకు స్పందించక 24082600139 నెంబర్ గల దరఖాస్తును సంబంధిత అధికారులు కనీసం దరఖాస్తును పరిశీలించలేదని, ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అధికారుల చుట్టూ, ఆఫీసుల చుట్టూ, ఎన్నిసార్లు తిరిగినా కూడా నిర్లక్ష్యపు సమాధానలే వస్తున్నాయే తప్ప సమస్య పరిష్కారం కావడం లేదని, ప్రభుత్వం ప్రజల చెంతకు పాలన అంటుందిలి కానీ క్షేత్రస్థాయిలో అధికారులు మాత్రం ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని, ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులే ఈ గతి పడుతుంటే సామాన్యుడికి న్యాయం ఎక్కడ జరుగుతుందని, దరఖాస్తు పై తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరపాలని నిర్లక్ష్యంతో వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత వార్డు సమస్యను పరిగతిన పరిష్కరించి 28వ వార్డు ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల మిషన్ భగీరథ పైపులైను ఎవరెవరికి రాలేదో 28వ వార్డు ప్రజలందరితో మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143